



మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



సంపుటి 11 | సంచిక 40 | కర్నూలు | మంగళవారం మార్చి 17 202


Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఓ చరిత్ర

### స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం
### అహింసా మార్గంలో ఆంధ్ర రాష్ట్ర సాధనకు కృషి
### 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం
### అమరావతిలో ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు



అమరావతి,మార్చి16( : అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఒక చరిత్ర అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం చేశామని చెప్పారు. అహింసా మార్గంలో ఆయన ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాముల త్యాగం ఈ తరం వాళ్లు తెలుసుకోవాలన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో అమరజీవి పొట్టి శ్రీరాముల 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, టీజీ భరత్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తుళ్లూరు సమీపంలో 6.8 ఎకరాల్లో నిర్మిస్తున్న స్మృతివనంలో అమరజీవి 125వ జయంతి వేడుకలను భారీస్థాయిలో నిర్వ హించడానికి ఆర్యవైశ్య సంఘాలు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పొట్టి శ్రీరాములు అందరివాడని భావించి.. ప్రతి ఒక్కరూ ఈ విగ్రహావిష్కరణ కోసం కృషి చేశారన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి పూర్తయితే ఈ విగ్రహం మరింత అద్భుతంగా కనిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. స్ఫూర్తికి మారు పేరు ఆర్యవైశ్య సంఘమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో పొట్టి శ్రీరాములు పనిచేశారని తెలిపారు. అలాగే అనేక సామాజిక ఉద్యమాల్లో ఆయన భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టారని చెప్పారు. ఇక రాజధాని అమరావతి నిర్మాణంలో ఎంతోమంది రైతుల త్యాగం ఉందన్నారు. రాజధాని నిర్మాణానికి 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాల భూమి ఇచ్చారని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారీ ల్యాండ్ పూలింగ్‌కు సహకరించారని వివరించారు. రాజధాని లేని రాష్ట్రంలో వైసీపీ.. మూడు ముక్కలాట ఆడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిని గత పాలకులు స్మశానం అని అవహేళన చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల ఆయన భారీ విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. 6 నెలల్లో మొదటి దశ పనులు పూర్తి చేశారని వివరించారు. రెండో దశ పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ విగ్రహం కోసం 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ వినియోగించారని సీఎం చంద్రబాబు చెప్పారు.గత ప్రభుత్వం పాలనతో బ్రాండ్ దెబ్బతిన్నదని.. తెలుగు జాతి ఇబ్బంది పడిందని గుర్తించి తాను, పవన్ కళ్యాణ్ ఇద్దరం కలసి నిలబడి.. బీజేపీతో కలిసి కూటమిగా జత కట్టామని వివరించారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. 2027 గోదావరి పుష్కరాలకంటే ముందు పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అమరావతిని మూడు ఏళ్లలో ఒక స్థాయికి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో ఖర్చు ప్రభుత్వం డబ్బు కాదని.. ఇది ల్యాండ్ మానిటైజేషన్ ప్రాజెక్ట్ అని ఏపీ సీఎం వివరించారు. అమరావతి వల్ల సంక్షేమం సక్రమంగా జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మొన్నటి వరకూ ఆర్య వైశ్యులు వ్యాపారాలు చేసుకోవాలన్నా భయపడుతూ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. రూ.



10 సంపాదిస్తే అందులో రూ.2 దానం చేసేది ఆర్య వైశ్య కులమని తెలిపారు. ఆర్య వైశ్యులను అనేక విధాలుగా పిలుస్తారని.. అందరిని అదే పేరుతో పిలచేలా త్వరలోనే జీవో జారీ చేస్తామని ప్రకటించారు. పొట్టి శ్రీరాములకు నిజమైన నివాళి ఇవ్వడమంటే.. ఏపీని నెంబర్ వన్‌గా నిలపడమేనని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం

### అమరజీవి పొట్టి శ్రీరాములు
### నివాళి అర్పించిన డిప్యూటీ సిఎం పవన్



అమరావతి,మార్చి16 : తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సిలో తెలుగు ప్రజల ఇబ్బందులను ఆయ న గుర్తించి.. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు. ఆంధప్రదేశ్ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళిగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన 125వ జయంతి సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబ ాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రవ ంంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విగ్రహాన్ని ఆవిష్క రించిన అనంతరం నాయకులు అమరజీవి పొట్టి శ్రీరావ ులు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పొట్టి శ్రీరావ ులు మన గుండెల్లో ఎప్పటికీ నిలిచి పోయే మహానుభావుడని అన్నారు.

## ఒక మనిషి త్యాగం ..ఒక జాతి గౌరవం

### నివాళి అర్పించిన మంత్రి లోకేశ్

అమరావతి,మార్చి16 అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతి లోని శాఖమూరులో 58 అడుగుల ఎత్తైన భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను 'ఉస్తాద్ భగత్ సింగ్' అని మంత్రి సంబోధించారు. 'ఒక మనిషి త్యాగం ఒక జాతి గౌరవం. ఒక మనిషి మరణం ఒక రాష్ట్రం' అని అమరజీవి త్యాగాన్ని స్మరించ ుకున్నారు. 'అమరజీవి... చిరంజీవి' అని పేర్కొన్నారు. ఈ విగ్రహానికి 'ఏపీ ఆత్మగౌరవం స్టాట్యూ ఆఫ్ సాక్రి÷ల్ల ÷స్' అనే పేరు పెట్టాలని కోరినట్లు లోకేశ్ తెలిపారు. యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను కలసి హామీ ఇచ్చానని.. 'అమరావ తిలోనే పొట్టి శ్రీరాములు విగ్రహం పెడతామని చెప్పి.. చేసి చూపించాం' అని మంత్రి గుర్తుచేశారు. ఒక రోజు ఉపవాసం చేయాలంటే ఇబ్బంది పడతామని... కానీ తెలుగు ప్రజల కోసం, జాతి కోసం పొట్టి శ్రీరాములు దీక్ష చేశారన్నారు.

# ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

### గంట ముందుగానే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు
### అర గంట ముందుగానే లోపలికి అనుమతి
### క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి అనుమతి
### విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేశ్



అమరావతి,ఫిబ్రవరి 16 ఎపిలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సోమవారం నాడు ప్రారంభం అయ్యాయి. గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని విద్యా శాఖ అధికారులు సూచించడంతో గంట ముందుగానే విద్యార్దులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్దులను వారి తల్లి తండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు వెంట వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకొచ్చారు. బస్సుల్లో, ఆటోల్లో, బైక్ లు మీద తల్లి తండ్రులు, ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు విద్యార్దులను పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్దులు హాల్ టికెట్స్ నెంబర్ ఆధారంగా రూం కేటాయింపు చూసుకున్నారు. అనంతరం ఆరగంట ముందు విద్యార్దులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించారు. విద్యార్దులు దగ్గర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్నాయా అనేది చెక్ చేసి పరిశీలించి లోపలికి పంపించారు. బాలురకు పురుషులు, బాలికలకు స్త్రీ సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతిం చారు. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ 1వ తేదీతో ఈ పరీక్షలు ముగియ నున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. ఈ పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. విద్యార్థుల హాల్ టికెట్ చూపించి, ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రాలకు ఉచితంగా చేరుకోవచ్చు. ఈ ఏడాది మొత్తం 6,40,916 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు.విద్యార్దులు వెంట వచ్చిన తల్లి తండ్రులు,ఉపాద్యాయులు స్నేహితులు బెస్ట్ ఆఫ్ లక్ చెబుతూ వారికి ధైర్యం చెబుతూ శుభాకాంక్షలు తెలియజేసారు. పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఏ మాత్రం ఒత్తిడికి గురికావద్దు. ప్రశాంతంగా ఉ ండండి అంటూ విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. ఈ పరీక్షల్లో 100 శాతం మీ ప్రతిభను ప్రదర్శించే సమయం ఇదని విద్యార్థులకు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ప్రణాళికాబద్ధంగా పరీక్షలు రాయండంటూ వారికి ఆయన స్పష్టం చేశారు. విజయం మీదే. ఆల్ ది బెస్ట్ అంటూ వారికి మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా 10వ తరగతి విద్యార్థులకు మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు.

## అమరావతిలో హెచ్ఓడీ టవర్ల నిర్మాణంలో కీలక ఘట్టం

### స్టీల్ డయాగ్రిడ్ పనులను ప్రారంభించిన మంత్రి నారాయణ



అమరావతి,మార్చి16( రైతులకు ఇచ్చిన మాట ప్రకారమే రాజధాని అమరావతిని నిర్మిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. సోమవారం రాజధాని అమరావతిలో హెచ్ఓడీ టవర్ల నిర్మాణంలో కీలక ఘట్టం చోటు చేసుకుంది. టవర్ -1కు మొదటి స్టీల్ డయాగ్రిడ్‌ను అమర్చే పనులను మంత్రి నారాయణ ప్రారంభించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ.. అమరావతిలో జీఏడీ, హెచ్ఓడీలకు మొత్తం 5 టవర్లు డయాగ్రిడ్ టెక్నాలజీతో నిర్మిస్తున్నామని తెలిపారు. జీఏడీ టవర్ మొత్తం 47 అంతస్తులతో మిగిలిన టవర్లు 40 అంతస్తులతో నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు. మొత్తం 53 లక్షల చదరపు అడుగు బిల్ట్ ఏరియాతో ఈ ఐదు టవర్ల నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. అధికార యంత్రాంగం మొత్తం ఒకేచోట ఉండేలా ఈ టవర్ల నిర్మాణం ఎ÷-లాన్ చేశామన్నారు. ప్రజలకు ఏ అవసరం ఉన్నా ఒకే చోట అన్ని కార్యాలయాలు ఉండేలా డిజైన్ చేసినట్లు పేర్కొన్నారు. 2028 అక్టోబర్ నాటికి అన్ని టవర్ల నిర్మాణం పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి నారాయణ ప్రకటించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్వార్టర్ల నిర్మాణం దాదాపుగా పూర్తి కావచ్చిందని తెలిపారు. ట్రంక్ రోడ్లు, లేఅవుట్ రోడ్లతోపాటు ఐకానిక్ భవనాలను ప్రభుత్వం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.

## పొట్టి శ్రీరాములు త్యాగం
## నేటి తరానికి స్ఫూర్తి

### నివాళి అర్పించిన హోంమంత్రి అనిత

అనకాపల్లి,మార్చి16(ఆర్ఎన్ఎ): మహానుభావుడు, త్యాగశీలి అమరజీవి పొట్టి శ్రీరాములు అని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం, స్ఫూర్తి యావత్ తెలుగు జాతికి ఆదర్శమని తెలిపారు. నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అనిత మాట్లాడుతూ.. 58 రోజుల కఠోర ఉపవాస దీక్ష అనంతరం పొట్టి శ్రీరాములు తుది శ్వాస విడిచారన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా వదిలిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని హోంమంత్రి కొనియాడారు. పొట్టి శ్రీరాములు త్యాగానికి ప్రతీకగా ప్రజా రాజధాని అమరావతిలో అమరజీవి 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. ఆ మహనీయుని ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని హోంమంత్రి అనిత పిలుపునిచ్చారు.



# సంపాదకీయం

## రాష్ట్రాల్లో గెలుపు ఎవరిది

దేశంలో ఎన్నికల సందడి మొదలైంది. కీలకమైన నాలుగు రాష్ట్రాలు మరియు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం రాష్ట్రాలతో పాటు పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అధికారికంగా షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ ఐదు ప్రాంతాల్లో కలిపి మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చేసింది. ఈ ఐదురాష్ట్రాల ఎన్నికల్లో అస్సాంలో మాత్రమే కాంగ్రెస్, బీజేపీ ముఖాముఖి పోటీ పడుతున్నాయి. బెంగాల్ లో బీజేపీ టీఎంసీ, కేరళలో కాంగ్రెస్ , లెఫ్ట్ కూటములు.. తమిళనాడులో త్రిముఖ పోటీ ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించడంతో పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం , పుదుచ్చేరిలలో రాజకీయ సందడి పతాక స్థాయికి చేరింది. ఈ ఎన్నికలు కేవలం స్థానిక ప్రభుత్వాల మార్పుకే పరిమితం కాకుండా, కేంద్ర రాజకీయాల్లోనూ మార్పులు తీసుకురానున్నాయి. ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల ఆధిపత్యం ఉన్న రాష్ట్రాల్లో జాతీయ పార్టీలు ఏ మేరకు పాగా వేస్తాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పశ్చిమ బెంగాల్ పోరు మళ్ళీ దీదీ వర్సెస్ మోదీ గా మారింది. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ తన పదేళ్ల సంక్షేమ పథకాలు ,బెంగాలీ అస్మితను నమ్ముకోగా, బీజేపీ అవినీతి , ప్రజల అసంతృప్తిని ప్రధాన అస్త్రాలుగా చేసుకుని బరిలోకి దిగుతోంది. గత ఎన్నికల కంటే ఈసారి బీజేపీ మరింత వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుండటంతో, బెంగాల్ గడ్డపై హోరాహోరీ పోరు తప్పేలా లేదు. ఇక్కడ చిన్నపాటి ఓట్ల చీలిక కూడా ఫలితాలను తలకిందులు చేసే అవకాశం ఉంది. దక్షిణాది రాష్ట్రమైన తమిళనాడులో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. అధికార డీఎంకే కూటమి పటిష్టంగా ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ, సూపర్ స్టార్ విజయ్ రాజకీయ ప్రవేశం తమిళగ వెట్రి కజగం రూపంలో కొత్త సవాలును విసిరింది. అన్నాడీఎంకే తన ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో ఉండగా, విజయ్ రాకతో ఇక్కడ ముక్కోణపు పోటీ నెలకొంది. విజయ్ వైపు మళ్లుతున్న యువత ఓట్లు ఎవరి గెలుపును అడ్డుకుంటాయో అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. పుదుచ్చేరిలో కూడా ఇదే విధమైన కూటముల పోరు సాగుతోంది. డీఎంకే కూటమిలో కాంగ్రెస్, అన్నాడీఎంకే కూటమిలో బీజేపీ ఉన్నాయి. సాధారణంగా కేరళలో ఐదేళ్లకోసారి ప్రభుత్వం మారుతుంటుంది, కానీ గత ఎన్నికల్లో పినరయి విజయన్ ఆ సంప్రదాయాన్ని చెరిపివేశారు. ఎల్.డి.ఎఫ్ వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధించాలని చూస్తోంది. మరోవైపు కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ ఈసారి ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని పట్టుదలతో ఉంది. బిజెపి ఇక్కడ బలమైన మూడో శక్తిగా ఎదగడానికి ప్రయత్నిస్తోంది. త్రిముఖ పోటీ జరిగే కొన్ని నియోజకవర్గాల్లో బిజెపి ఓట్లు ఎవరిని ముంచుతాయో అన్నది కీలకం. అస్సాంలో ప్రధాన పోటీ బిజెపి , కాంగ్రెస్ మధ్యే ఉంది. ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ సారథ్యంలో బిజెపి ధీమాగా ఉంది. మహాజోత్ కూటమి విచ్ఛిన్నం కావడం బిజెపికి కలిసి వచ్చే అంశం. కాంగ్రెస్ నాయకుడు గౌరవ్ గొగోయ్ తన వ్యక్తిగత చరిష్మాతో బిజెపికి గట్టి పోటీ ఇస్తున్నారు. అయితే, అభివృద్ధి మంత్రం , హిందూత్వ కార్డుతో బిజెపి పైచేయి సాధించే అవకాశాలు ఉన్నాయని ప్రాథమిక అంచనాలు చెబుతున్నాయి. ప్రతి రాష్ట్రంలోనూ స్థానిక సమస్యలతో పాటు జాతీయ అంశాలు కూడా ఓటర్లపై ప్రభావం చూపుతున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు అటు అధికార పక్షానికి, ఇటు విపక్ష కూటమికి అత్యంత ప్రతిష్టాత్మకం కానున్నాయి. ఈ ఐదు రాష్ట్రాల తీర్పు భారత రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే అవకాశం ఉంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడులలో ప్రాంతీయ పార్టీల పట్టు నిలుస్తుందా? లేదా జాతీయ పార్టీలు తమ ప్రభావం చూపిస్తాయా? అన్నది మే నెలలో తేలనుంది. తమిళనాడు, బెంగాల్, కేరళ, అస్సాం , పుదుచ్చేరి శాసనసభల పదవీకాలం మే, జూన్ నెలల్లో ముగియనుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని, ఈసీ ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తి చేసింది. క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషన్ స్పష్టం చేసింది. అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఆరు రాష్ట్రాల్లోని ఎనిమిది స్థానాలకు ఉప ఎన్నికలు కూడా జరగనున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యేల మరణంతో అనివార్యమైన ఈ ఉప ఎన్నికల వివరాలు:పశ్చిమ బెంగాల్‌లో వరుసగా అధికారంలో ఉన్న మమతా బెనర్జీకి ఈసారి వ్యతిరేక పవనాలు బలంగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. బీజేపీ బలమైన ప్రతిపక్షంగా అవతరించడం, క్షేత్రస్థాయిలో సంస్థాగత మార్పులు మమతా బెనర్జీకి పెద్ద సవాలుగా మారాయి. అవినీతి ఆరోపణలు, నిరుద్యోగ సమస్యలు మరియు శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వంపై వస్తున్న విమర్శలు దీదీకి మైనస్ పాయింట్లుగా మారుతున్నాయి. ప్రజలు మార్పును కోరుకుంటున్నారా? లేక సంక్షేమ పథకాలతో మమత మరోసారి అధికారాన్ని నిలబెట్టుకుంటారా? అన్నది వేచి చూడాలి. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వంపై ప్రజల స్పందన మిశ్రమంగా కనిపిస్తోంది. ధరల పెరుగుదల, మౌలిక సదుపాయాల కొరత, మరియు కొన్ని ప్రజా వ్యతిరేక విధానాలు స్టాలిన్ సర్కార్‌కు ఇబ్బందిగా మారాయి. తమిళనాడు రాజకీయాల్లో వస్తున్న కొత్త మార్పులు, మిత్రపక్షాల ఒత్తిడి మరియు బీజేపీ వంటి జాతీయ పార్టీల విస్తరణ స్టాలిన్ ఓటు బ్యాంకుకు ఎంతవరకు గండి కొడుతుందనేది కీలకం. సంక్షేమ కార్యక్రమాలపై పెడుతున్న భారీ వ్యయం మరియు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అధికార పక్షాన్ని ఆత్మరక్షణలో పడేశాయి. ఈ ఇద్దరు దిగ్గజ నాయకులు తమ పట్టును నిలబెట్టుకుంటారా లేక ఓటమిని మూటగట్టుకుంటారా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఏది ఏమైనా, ఓటర్ల నాడి వేరుగా ఉంటుంది. సంక్షేమ పథకాలపై నమ్మకమా? లేక పరిపాలనలో మార్పు కోరుకుంటున్నారా? అన్నది మే 4న వెల్లడి కానుంది.

## ప్రజా ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి

**పీజీఆర్ఎస్ ద్వారా 240 దరఖాస్తుల స్వీకరణ**
**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 138 దరఖాస్తుల స్వీకరణ**
**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా**



నంద్యాల, మార్చి 16 (శ్రీచక్ర): ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పట్ల అధికారులు అలసత్వం ప్రదర్శించకుండా, వాటిని నిర్ణీత సమయంలో వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, డిఆర్ఓ రామునాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదులను అధికారులు బాధ్యతగా తీసుకొని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో పరిష్కరించాల్సిన 2,797 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాగే రీ-ఓపెన్ అయిన 293 దరఖాస్తులను వేగవంతంగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అదేవిధంగా ఆడిట్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజా ప్రతినిధుల ద్వారా వచ్చే వినతులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి, వాటిని ముందుగానే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 138 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి - 7, అడంగల్ సవరణలకు సంబంధించినవి - 24, చుక్కల భూముల క్రమబద్ధీకరణకు సంబంధించినవి - 22, 22-ఎ భూములకు సంబంధించినవి - 8, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి - 24, రెవెన్యూ కోర్టు విచారణలు / ఆర్ఓఆర్ అంశాలకు సంబంధించినవి ? 34, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి - 34, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి - 7 వచ్చాయని కలెక్టర్ వివరించారు. సంజామల మండలం రామభద్రపల్లె గ్రామానికి చెందిన మహేశ్వరమ్మ తన తండ్రికి ఎనిమిది మంది సంతానం ఉన్నప్పటికీ, ముగ్గురు సంతానం అనుమతి లేకుండా నకిలీ సంతకాలతో కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం పొందుతూ ఆస్తి భాగాల పంపిణీకి ప్రయత్నిస్తున్నారని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే భాగాల పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని బనగానపల్లె ఆర్డీఓను ఆదేశించారు. అలాగే కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రంపై సమగ్ర విచారణ చేపట్టాలని సంజామల తహశీల్దార్‌ను ఆదేశించారు. పగిడ్యాల మండలానికి చెందిన జి. సువర్ణ తాను వైకల్యంతో బాధపడుతున్నానని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద వికలాంగ పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. బేతంచెర్ల మండలం బుగ్గనపల్లె గ్రామానికి చెందిన పుల్లన్న తన తండ్రి పేరు మీద ఉన్న పొలంలోకి మనవడు ప్రవేశించనీయకుండా అడ్డుకుంటున్నారని, అలాగే ఆ భూమిని డిస్ప్యూట్ రిజిస్టర్‌లో నమోదు చేయడం వల్ల భూ లావాదేవీలు జరగడం లేదని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేశారు. దీనిపై చర్యలు తీసుకోవాలని బేతంచెర్ల తహశీల్దార్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు,








ఎమ్మిగనూరు, మార్చి, 16(శ్రీ చక్ర): అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ఎమ్మిగనూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన కర్నూలు జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన నిరాహార దీక్ష, త్యాగాలు ఎప్పటికీ హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్మరించుకుంటూ రక్తదాన శిబిరం నిర్వహించడం ఎంతో శుభపరిణామమే కాకుండా, అభినందనీయమని తెలిపారు. పట్టణంలోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి తనవంతుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, టీడీపీ కర్నూలు పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ల చంద్రశేఖర్, టౌన్ బ్యాంక్ చైర్మన్, బీజేపీ అసెంబ్లీ కో-కన్వీనర్, పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కూటమి నాయకులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లులు మంజూరు అయ్యేది ఎన్నడో.....?

**గ్రామీణ ప్రాంతాలకు బిల్లులు మంజూరు కావడం లేదంటూ గృహ నిర్మాణ లబ్ధిదారులు ఆందోళన,**
**నిద్రమత్తులో జోగుతున్న హౌసింగ్ అధికారులు,**
**అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెండేళ్లు గడిచిన కూడా ఇప్పటికి ఏ ఒక్కరికి కూడా గృహ నిర్మాణ బిల్లులు మంజూరు కావడం లేదంటూ బాధితులు ఆందోళన,**





ఎమ్మిగనూరు, మార్చి, 16 (శ్రీ చక్ర): ఎమ్మిగనూరు డివిజన్ ప్రాంతంలోని పెద్దకడబూరు,కోసిగి, కౌతాళం,మంత్రాలయం, నందవరం, గోనెగండ్ల మండలాల్లో నిర్మించిన హౌసింగ్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఇప్పటివరకు కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుండి గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఏ ఒక్కరికి కూడా ఒక్క రూపాయి కూడా అందించిన దాఖలాలు లేవని గృహ నిర్మాణ లబ్ధిదారులు తీవ్రంగా వాపోతున్నారు. 2019 వ సంవత్సరంలో నిర్మించుకున్న ఎన్టీఆర్ గృహ నిర్మాణాలబ్ధిదారులకు ఆరు సంవత్సరాలు గడిచిన కూడా ఇప్పటికి వారికి పెండింగ్ బిల్లులను మంజూరు చేసిన దాఖలాలు లేవని కూటమి ప్రభుత్వంపై అన్నదాతలు, మహిళలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లులను మంజూరు చేయడంలో పెద్దకడబూరు హౌసింగ్ అధికారులు పూర్తిగా మొండి వైఖరిని అవలంబిస్తున్నారని గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. 2019 వ సంవత్సరంలో నిర్మించుకున్న పెద్దకడబూరు మండలంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణాలబ్ధిదారులు అప్పులు తెచ్చి గృహ నిర్మాణాలను పూర్తి చేసుకున్నప్పటికీ వాటికి పూర్తిగా బిల్లులను మంజూరు చేయకుండా, అప్పట్లోనే సగం బిల్లులను మాత్రమే మంజూరు చేసి, మిగతా సగం పెండింగ్ బిల్లులను మంజూరు చేయడంలో హౌసింగ్ అధికారులు, కూటమి ప్రభుత్వం గృహ నిర్మాణ లబ్ధిదారుల పాలిట శాపంగా మారుతున్నారని గృ?ళి8:33 జూఎ, 16/3/2026రి +91 97038 60909: గృహ నిర్మాణ లబ్ధిదారులు తీవ్రంగా వాపోతున్నారు. అపద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లులను మంజూరు చేయడంలో పూర్తిగా మొద్దు నిద్రను అవలంబిస్తుందని గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి రాబోవు పంచాయతీ ఎన్నికలలో గృహ నిర్మాణం పెండింగ్ లబ్ధిదారులు ఓటుతో తగిన బుద్ధి చెబుతామని బాధితులు వాపోతున్నారు. పెద్దకడబూరు మండలానికి సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ని ఇంచార్జ్ హౌసింగ్ ఏఈ గా నియమించడంతో గృహ నిర్మాణ లబ్ధిదారులకు సరైన న్యాయం జరగడం లేదంటూ బాధితులు వాపోతున్నారు. పెద్దకడుబూరు మండలంలోని 2019 వ సంవత్సరంలో నిర్మించుకున్న లబ్ధిదారులకు గృహ నిర్మాణ పెండింగ్ బిల్లులు ఏ ఒక్కరికి కూడా ఒక్క రూపాయి కూడా అందిన దాఖలాలు కూడా లేవని గృహ నిర్మాణ లబ్ధిదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన కూటమి ప్రభుత్వం గ్రామాల్లో నెలకొన్న గృహ నిర్మాణ లబ్ధిదారుల పెండింగ్ బిల్లులపై బిల్లులను తక్షణమే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పెండింగ్ గృహ నిర్మాణ లబ్ధిదారులు వాపోతున్నారు. ఆయా ఏఈ లతో సతమతమవుతున్న హౌసింగ్ గృహ నిర్మాణ లబ్ధిదారులను దృష్టిలో ఉంచుకొని రెగ్యులర్ గా ఉన్న హౌసింగ్ ఏఈ లను నియమించాలని ఆయా కూటమి ప్రభుత్వాన్ని, జిల్లా అధికారులను కోరుతున్నారు.

## పట్టణంలోని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బీవీ,






ఎమ్మిగనూరు, మార్చి, 16 (శ్రీ చక్ర): ఎమ్మిగనూరు పట్టణంలోని శ్రీనివాస సర్కిల్ దగ్గర తాగునీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్న తాగునీటి కొరత మరియు డీహైడ్రేషన్ సమస్యలతో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఎమ్మిగనూరు పట్టణంలోని ఇంద్రానగర్ పరిధిలోని శ్రీనివాస సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన తాగునీటి చలివేంద్రాన్ని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల కారణంగాప్రజలు ఆరోగ్య సమస్యలకు గురికాకుండా తరచూ నీరుతాగుతూఅవసరమైనపలుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, పట్టణ కమిటీ సభ్యులు, వార్డ్ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బివి,






ఎమ్మిగనూరు, మార్చి, 16 (శ్రీ చక్ర): కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా మృతి చెందిన టీడీపీ కార్యకర్త బి.జి. మాదన్న మనవడు అశోక్ (కే. తిమ్మాపురం గ్రామం) మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎమ్మిగనూ రు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ తరఫున కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. బాధిత కుటుంబానికి టిడిపి ప్రభుత్వం ఏ ఆపద వచ్చిన ఆదుకోవడానికి సిద్ధంగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, ఏఎంసీ చైర్మన్, టీడీపీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ల చంద్రశేఖర్ ,పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

మంత్రాలయం,మార్చి16,(శ్రీచక్ర):మండలకేంద్రమైన మంత్రాలయం లోని పరిమళ విద్యానికేతన పాఠశాలలో సోమవారం పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు 946 విద్యా ర్థులుగాను932 విద్యార్థులు హాజరయ్యారని,14మంది గైర్హాజరు అయినట్లు మండల విద్యాధికారి నాగభూషణం తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్ , సిఐ మంత్రాలయంలోని శ్రీ పరిమళ పాఠశాలలో జరుగుతున్న పది పరీక్షలు కేంద్రాన్ని మంత్రాలయంతహశీల్దార్రమాదేవి,మంత్రాలయంసిఐ రామాంజులు పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ బాస్కర్ , మహిళ పోలీసు విజయకుమారి , తదితరులు ఉన్నారు.



శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
మంగళవారం మార్చి 17 2026

# అమరజీవి త్యాగం - యువతకు స్ఫూర్తి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, మార్చి 16 (శ్రీచక్ర): పొట్టి శ్రీరాములు గారి జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గారు మార్చి 16, 1901న జన్మించారన్నారు. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం అంతా మద్రాసులో జరిగిందన్నారు. ముంబైలో శానిటరీ ఇంజనీరింగ్ కోర్సు పూర్తి చేసిన తర్వాత, సుమారు నాలుగేళ్ల పాటు గ్రేట్ ఇండియన్ పెనిన్సులా రైల్వేలో ఉద్యోగం చేశారన్నారు. 1922లో తన బిడ్డ మరియు భార్య చనిపోయిన తర్వాత, ఆయన తన జీవితాన్ని సామాజిక సేవకు అంకితం చేశారన్నారు. గాంధీజీ బోధనలకు ప్రభావితులై సబర్మతి ఆశ్రమంలో చేరారన్నారు. ఉప్పు సత్యాగ్రహం మరియు క్విట్ ఇండియా ఉద్యమం వంటి స్వాతంత్ర్య పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నారన్నారు. దళితుల హక్కులు మరియు దేవాలయ ప్రవేశం కోసం విశేషంగా కృషి చేశారన్నారు. ఖాదీ ప్రచారం మరియు పేదల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించారన్నారు. తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 1952లో చెన్నై లో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారన్నారు. 58 రోజుల సుదీర్ఘ పోరాటం తర్వాత, డిసెంబర్ 15, 1952న ఆయన అమరులయ్యారన్నారు. ప్రస్తుత యువత పొట్టి శ్రీరాములు గారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. దేశం మనకేమి ఇచ్చింది అన్నదాని కంటే, మనం దేశానికి ఏమి చేయగలం అని ఆలోచించాలని, సోషల్ మీడియా వంటి వ్యాపకాలలో పడి జీవితాన్ని వృధా చేసుకోవద్దని కలెక్టర్ హితవు పలికారు. డిసిఎమ్ఎస్ చైర్మన్ నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు గారు చేసిన త్యాగాన్ని తెలుగు ప్రజలందరూ నేటికీ స్మరించుకుంటున్నారన్నారు. రాజధాని అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి జాతికి అంకితం చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పొట్టి శ్రీరాములు గారి ఆశయాలను భావితరాలకు తెలియజేయడమే ఈ విగ్రహావిష్కరణ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం అన్నారు.. ఆయన చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ప్రభుత్వానికి ఒక చిన్న విన్నపం చేయడం జరిగిందన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ మనమందరం కూడా పొట్టి శ్రీరాములు గారి గురించి చాలా విన్నాం అన్నారు. అదే విధంగా ఇది కేవలం ఈ రోజు జ్ఞాపకం చేసుకొని వెళ్ళిపోయేది కాదని, మన ప్రాణం ఉన్నంతవరకు ప్రతి ఒక్కరం కూడా, తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరు కూడా ఆయన నామస్మరణం చేయాల్సిందే అన్నారు. ఎందుకంటే అంతటి గొప్ప త్యాగాన్ని చేసి భాషా ప్రయుక్త రాష్ట్రాలు కావాలని చెప్పి ఆయన తన ప్రాణాన్నే అర్పించి రాష్ట్రం కోసం నిలబడిన వ్యక్తి కాబట్టి ప్రతి ఒక్కరం ఆయన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన భావితరాల పిల్లలకు స్వాతంత్ర్య సమరయోధులు ఎంతమంది ఉన్నారు, మన రాష్ట్రం కోసం, దేశం కోసం ఎంతమంది ప్రాణ త్యాగాలు చేశారు అనేది కూడా చెప్పాలన్నారు. మరి ముఖ్యంగా పొట్టి శ్రీరాములు గారి గురించి ప్రతి ఒక్కరూ కూడా ఇంట్లో మొదలుకొని స్కూల్లో వరకు కూడా ఆయన గురించి ఏదో ఒక సందర్భంలో చెబుతూ ఉంటే పిల్లలకు కూడా తెలుస్తదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు గారిని గౌరవిస్తూ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషం అన్నారు. వాళ్ళ సేవల్ని ప్రజలు గుర్తుంచుకోవాలనే ఉద్దేశంతోనే ఈరోజు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన విశిష్ట సేవల గురించి బొందిల్ల కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, బెస్తా కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు,



ఉప్పరి కార్పొరేషన్ డైరెక్టర్ రామగిడ్డయ్య, సదర కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.వి.ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పొట్టి శ్రీరాములు కమిటీ అధ్యక్షులు శేషగిరి శెట్టి లు కొనియాడారు. అనంతరం జిల్లాలో పొట్టి శ్రీరాములు కమిటీ తరపున అనేకమైన సేవా సామాజిక కార్యక్రమాలు చేపట్టిన ఆర్యవైశ్య సంఘం నాయకులు పొట్టి శ్రీరాములు కమిటీ అధ్యక్షులు శేషగిరి శెట్టి, డాక్టర్ రంగయ్య లలితా సంఘం జ్ఞానేశ్వర్ అమ్మ అవోపా రత్న ప్రసాద్, మారం నాగరాజు సుబ్బి స్వామి చీమకూరు రాజశేఖర్ గాయత్రి గోశాల రాజ్యలక్ష్మి పెరుమాళ్ళ దత్తయ్య ఎన్వి శ్రీనివాసులు రామచంద్రయ్య నందకిషోర్ లను జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి సన్మానం చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, అమరావతిలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 58 అడుగుల విగ్రహ ఆవిష్కరించే కార్యక్రమమును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, ఆర్య వైశ్య సంఘ నాయకులు తిలకించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, సెట్కూరు సిఈఓ వేణుగోపాల్, బి సి వెల్ఫేర్ అధికారి ప్రసూన, ఈ.డి జాకీర్ హుస్సేన్, సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక, ఆర్య వైశ్య సంఘ నాయకులు శేషగిరి శెట్టి, డాక్టర్ రంగయ్య జ్ఞానేశ్వర్ అమ్మ, ఇంజనీరింగ్ కాలేజ్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పదవతరగతి పరీక్షలు

### విద్యార్థులు ఎటువంటి వత్తిళ్లకు లోనవ్వకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయండి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, మార్చి 16 (శ్రీచక్ర): జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక ఏ క్యాంప్ లోని ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన వసతులు మరియు పరీక్షల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. వేసవి దృష్ట్యా విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, గదుల్లో వెలుతురు, ఫ్యాన్లు సరిగ్గా ఉండేలా చూడాలని విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. ఇన్విజిలేటర్లు తమ విధులను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని, అనధికార వ్యక్తులు పరీక్షా కేంద్రాల పరిసరాల్లోకి రాకుండా చూడాలని కలెక్టర్ బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందిని ఆదేశించారు. 160 పరీక్ష కేంద్రాలలో ప్రశాంత వాతావరణలో పరీక్షలు జరిగేలా గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ ను ఆదేశించారు. కర్నూలులోని శ్రీ చైతన్య పాఠశాల పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ అన్వర్ బాషా మృతి చెందడం పట్ల కలెక్టర్ తీవ్రగ్భ్రాంతిని, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కలెక్టర్ భగవంతుడిని ప్రార్ధించారు..

## ఘనంగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి వేడుకలు:జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



నంద్యాల, మార్చి 16 (శ్రీచక్ర): అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి సందర్భంగా సోమవారం నంద్యాల పట్టణంలోని సంజీవ్ నగర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు గారు మహాత్మా గాంధీ ఆలోచనలకు ప్రేరణగా పనిచేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని తెలిపారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా సమాజంలో సమానత్వం నెలకొల్పాలనే సంకల్పంతో ఆయన జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన 58 రోజుల పాటు అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన విషయం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఆయన త్యాగం ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాములు గారి త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ అమరావతిలో ఆయన 58 రోజుల నిరాహార దీక్షకు ప్రతీకగా 58 అడుగుల పొట్టి శ్రీరాములు గారి విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. పొట్టి శ్రీరాములు గారి ఆశయాలు, త్యాగస్ఫూర్తి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచేలా జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో డిఆర్ఓ రాము నాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, మునిసిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవలు వేగంగా అందించాలి: నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

కర్నూలు, మార్చి 16 (శ్రీచక్ర): నగరపాలక సేవలు ప్రజలకు సులభంగా, వేగంగా అందేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 14 ఫిర్యాదు లను స్వీకరించిన కమిషనర్, సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈరమణ మూర్తి, [redacted]



# కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

### ఇల్లు నిర్మాణం చేసి ఇస్తామని చెప్పి డబ్బులు తీసుకుని కట్టించలేదు :కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ బాధితుల పిర్యాదు

కర్నూలు, మార్చి 16 (శ్రీచక్ర): కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 102 ఫిర్యాదులు వచ్చాయి. నా కుమారునికి కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూల్ గవర్నమెంట్ హాస్పిటల్ లో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న సుందర్ రాజు రూ .5 లక్షలు తీసుకొని మోసం చేశాడని, డబ్బుల కోసం ఇంటి దగ్గరికి వెళ్తే తను పెంచుకున్న కుక్క ని మా పైకి వదులుతున్నాడని న్యాయం చేయాలని కర్నూల్, శ్రీరామ్ నగర్ కు చెందిన నాగమణి ఫిర్యాదు చేశారు. గోవర్ధనగిరిలో 10 ఏళ్లుగా సాగు చేస్తున్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో సీతాఫలం మొక్కలు నాటినాము, కొందరు వ్యక్తులు ఆ భూమిని ఆక్రమించుకోవాలని మొక్కలు తొలగించారని వారిపై చర్యలు తీసుకోవాలని గోవర్ధనగిరి మండలంకు చెందిన మద్దిలేటి ఫిర్యాదు చేశారు. డబ్బులు తీసుకుని ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయడం లేదని కర్నూల్, విఠల్ నగర్ చెందిన మహమ్మద్ గౌస్ ఫిర్యాదు చేశారు. నేను ఫైనాన్స్ డబ్బులు కట్టినాను, ఈఎంఐలు కట్టినా కూడా, కట్టిన నా డబ్బులు వాడుకొని ఇంకా 3 నెలలు బ్యాలెన్స్ ఉందని



మోసాలకు పాల్పడుతున్న ఫైవ్ స్టార్ ప్రాపర్టీ లోన్ బిజినెస్ వారిపై చర్యలు తీసుకోవాలని కర్నూలు మండలం, గొందిపర్ల గ్రామానికి చెందిన సునీల్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఇల్లు నిర్మాణం చేసి ఇస్తామని చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కర్నూలు, రుక్మిణి నగర్ కు చెందిన సరస్వతి ఫిర్యాదు చేశారు. నలుగురు వ్యక్తులు కలిసి ఆరున్నర లక్షల కు కారు అమ్మినారు. పది రోజుల్లో రిజిస్ట్రేషన్ చేయిస్తామని నమ్మించారు. అయితే నాకు అమ్మిన కారుకు నాకు తెలియకుండా ఒక జిపిఎస్ పెట్టి ఆ జిపిఎస్ తో కారు ఎక్కడ ఉందో తెలుసుకొని రాత్రి వేళల్లో ఆ కారు ను తీసుకెళ్లిన దేవా , శ్రీనివాసులు, సయ్యద్ ఫయూమ్ , సయ్యద్ అలీ ల పై చర్యలు తీసుకోవాలని ఈ విధంగా కారు ను ఓనర్ నుండి అద్దెకు తెచ్చుకోవడం , అమ్మడం, జిపిఎస్ ద్వారా తీసుకెళ్లడం వంటి మోసాలకు పాల్పడుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూల్ మండలం, దేవమడ గ్రామంకు చెందిన పెద్ద ఎల్లనాయుడు ఫిర్యాదు చేశారు. కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ ఉన్నా కూడా మామిదల పాడు గ్రామ సర్వే నెంబర్ లోని మా ప్లాట్లను ఆక్రమించుకుని తప్పుడు దస్త్రాలు సృష్టించి , షెడ్లు వేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు కు చెందిన రమణా రెడ్డి, శ్రీనివాసులు, సోమన్నలు ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐలు శివ శంకర్, శ్రీనివాసనా యక్ లు పాల్గొన్నారు.

## అధిక ఉష్ణోగ్రతలు, వేడిగాలుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

నంద్యాల, మార్చి 16 (శ్రీచక్ర): వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు, వేడిగాలుల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం, వడదెబ్బ నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, డిఆర్ఓ రాము నాయక్, డిఎంహెచ్ఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు వేడిగాలుల ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందన్నారు. వడదెబ్బ నుంచి రక్షణ కోసం ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నీరు, పళ్లరసాలు, కొబ్బరి నీరు, మజ్జిగ వంటి ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. లేత రంగుల, తేలికపాటి కాటన్ దుస్తులు ధరించడం మంచిదని, రోజుకు కనీసం 15 గ్లాసుల నీరు తాగాలని సూచించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు రోజుకు రెండు సార్లు స్నానం చేయడాం మంచిదన్నారు. అత్యవసరం ఉంటేనే ఎండవేళ బయటకు వెళ్లాలని, వెళ్లాల్సి వచ్చినప్పుడు గొడుగు లేదా టోపీ వంటివి ఉపయోగించాలని సూచించారు. ఇంటిలో గాలి ప్రసరణ ఉండేలా కిటికీలు తెరిచి ఉంచి ఫ్యాన్ ఉపయోగించడం ద్వారా చల్లదనాన్ని పొందవచ్చన్నారు. తీవ్ర ఎండ సమయంలో అవసరం లేకుండా బయట తిరగకూడదని కలెక్టర్ సూచించారు. సూర్యకిరణాలు మరియు వేడిగాలులకు నేరుగా గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్లపై విక్రయించే చల్లని రంగు పానీయాలు లేదా కలుషిత ఆహారం తీసుకోవద్దని హెచ్చరించారు. వేసవిలో మాంసాహారం మితంగా తీసుకోవడంతో పాటు మద్యం సేవించరాదన్నారు. ఎండ వేళల్లో శరీరానికి అధిక శ్రమ కలిగించే పనులు చేయకూడదని సూచించారు. నలుపు లేదా మందమైన దుస్తులు ధరించడం కూడా నివారించాలని తెలిపారు. చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు రావడం, మగత లేదా గందరగోళం కలగడం, ఫిట్స్ రావడం లేదా అపస్మారక స్థితికి చేరే అవకాశం ఉండటం వడదెబ్బ లక్షణాలని తెలిపారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడగల ప్రదేశానికి తరలించాలని సూచించారు. చల్లని నీటిలో తడిపిన గుడ్డతో శరీరాన్ని తుడవడం ద్వారా శరీర ఉష్ణోగ్రతను తగ్గించే ప్రయత్నం చేయాలన్నారు. ఫ్యాన్ గాలి లేదా చల్లని గాలి తగిలేలా చూడాలని తెలిపారు. ఉప్పు కలిపిన మజ్జిగ, చిటికెడు ఉప్పు కలిగిన గ్లూకోజ్ ద్రావణం లేదా ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణం (ఓఆర్ఎస్) ఇవ్వవచ్చన్నారు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి నీరు లేదా ద్రావణాలు త్రాగించకుండా, వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు. అదేవిధంగా వేసవిలో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్ల వద్ద పోస్టర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.




## హోం గార్డులకు బియ్యం ప్యాకెట్లు అందజేసిన కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్




కర్నూలు, మార్చి 16 (శ్రీచక్ర): పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని కర్నూలు సబ్ డివిజన్ పరిధిలోని 100 మంది హోమ్ గార్డులకు బియ్యం ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం కర్నూలు పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో సోమవారం జరిగింది. కోడుమూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ తబ్రేజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి హోమ్ గార్డులకు బియ్యం ప్యాకెట్లను అందజేశారు. సమాజ సేవలో భాగస్వాములవుతున్న ప్రముఖులు మహేశ్వర్ రెడ్డి , ఈదుల దేవర బండ సుభాన్ , క్వాలిటీ టైల్స్ రఫీ , మదీనా స్వీట్స్ రహమతుల్లాలను కర్నూలు డీఎస్పీ శాలువాలతో సత్కరించి, వారి సేవా గుణాన్ని అభినందించారు. అనంతరం మౌలానా సలామ్ ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించి, అందరికీ రంజాన్ పండుగ ఆశీస్సులు అందజేశారు. ఈ సంధర్భంగా డీఎస్పీ బాబు ప్రసాద్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో కఠినమైన ఉపవాస దీక్షలో (రోజా) ఉంటూనే, ప్రజల రక్షణ కోసం , విధి నిర్వహణలో నిమగ్నమైన హోమ్ గార్డులను అభినందిస్తున్నామన్నారు. పోలీసు శాఖ హిందూ-ముస్లింల ఐక్యతకు, సమానత్వానికి ఒక గొప్ప నిదర్శనమన్నారు. కర్నూలు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది , వారి కుటుంబ సభ్యులందరూ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ నేర్పే క్రమశిక్షణ, త్యాగం మరియు సోదరభావాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, కులమతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉండి శాంతియుత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

## రైతన్నా మీకోసం.. రైతుల్లో అవగాహన



కోట : మార్చి 16 (శ్రీ చక్ర):రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 16వ తేదీ నుండి 21 తేదీ వరకు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ప్రతి రైతు సేవ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారి ఎమ్.సుచేంద్ర ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా తిన్నెలపూడి పంచాయతీలో టిడిపి నాయకురాలు గండవరం. సుష్మారెడ్డి నివాసానికి వెళ్లి పలు విషయాలపై అవగాహన కల్పించారు.అనంతరం సుచేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయంలో పంచ సూత్రాలైన నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటల సాగు,అగ్రిటెక్,ఫుడ్ ప్రాసెసింగ్,ప్రభుత్వ సాయం అంశాలపై రైతుల్లో అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఎల్ నీనో ప్రభావం వల్ల తూర్పు పసిఫిక్ మహాస ముద్రంలో ఉపరితల జలాలు అసాధారణంగా వేడెక్కడం ద్వారా వర్గీకరించబడిన వాతావరణ పరిస్థితులు.దీని ప్రభావం ద్వారా భారత దేశం లో 2026 సంవత్సరంలో వెచ్చని వేసవి మరియు అస్థిర ఋతుపవన వర్షాలకు ముప్పు కలిగించే ఎల్ నినో పరిస్థితుల సంభావ్యత 50 నుంచి 70 శాతం సూచిస్తున్నాయి. వ్యవసాయ ఉత్పాదకతను తగ్గిస్తుంది పెద్ద శాశ్వత నష్టాన్ని కలిగించే అవకాశాలు ఉన్నాయన్నారు.అంశంపై రైతులకు సమాచారాన్ని చేరవేర్చడం.ఇటువంటి వాతావరణ పరిస్థితుల్లో విత్తన గుళికలు/విత్తన బంతులు ( పిఎండిఎస్ ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్స్),మల్టీ క్రాపింగ్ మోడల్స్,ఏటీఎం మోడల్స్,డ్రాటు ప్రూఫ్ మోడల్స్ వంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో,ప్రస్తుత వర్షాధార బీడు భూములు, వర్షాధార ఎర్ర నేలలు,నీటి వసతి గల భూములలో,పండ్ల తోటలలో వంటి ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతులు పాటిస్తూ ముందస్తు చర్యలు చేపట్టడం మారుతున్న పరిస్థితులకు ఎంతో అనుగుణం. ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా కలిగించే ప్రతికూల పరిణామాలను అనగా వివిధ పంటలపై ఎగుమతులు,వివిధ రకాల ఎరువుల దిగుమతులపై రైతుల్లో అవగాహనను పెంచడం, సరైన సమాచారం రైతులకు సమాచారం అందించడం.ఈ కార్యక్రమం లో ఫార్మర్ యాప్, ఫార్మర్ రిజిస్ట్రీ ఇంకా చేసుకొని రైతులకు ఈ ఆవశ్యకతను తెలియజేయడం, ప్రతిరోజు 90 నుంచి 120 గృహాలను సందర్శించి వ్యవసాయ అనుబంధ రంగాలు అమలు చేస్తున్న వివిధ పథకాలపై రైతుల్లో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మండలంలో 37 75 మంది రైతులకు గాను అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ రెండు కోట్ల 12 లక్షల రూపాయల నిధులు మంజూరు అయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్ బి ఎన్ ఎఫ్ షేక్.షనా,ఐ సీ ఆర్ పీ శివ కుమారి,ఎనిమల్ హస్బెండ్ అసిస్టెంట్ శ్రీనివాసులు,తదితర రైతులు పాల్గొన్నారు.


### కోట తాహసిల్దార్ కటారి.జయ జయ రావు ఆధ్వర్యంలో..., ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు..,



కోట : మార్చి 16 (శ్రీచక్ర):కోట మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు స్థానిక తహసిల్దార్ కటారి.జయ జయ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా తహసీల్దార్ కే.జయ జయ రావు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మద్రాసు కేంద్రంగా తమిళులతో కలిసి ఉండే ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం సాధించడం ద్వారా ఆయన తెలుగు వారి హృదయాల్లో అమరజీవిగా నిలిచిపోయారన్నారు. మద్రాస్ రాష్ట్రంలో తెలుగువారికి జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోసం 54 రోజులు నిరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15 మరణించారన్నారు.ఈయన దీక్ష ఫలితంగా నవంబర్ 1 ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు.సత్యం అహింస ఎంతటి గొప్ప లక్ష్యాన్నైనా సాధించగలవని ఈ పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లిఖార్జున రావు,వి ఆర్ ఓ లు సుబ్రహ్మణ్యం రమణయ్య,శ్రీనివాసులు, వెంకటరమణమ్మ,మహీధర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వాసు, తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే చేతుల మీదుగా అంగన్వాడీ కేంద్రం ప్రారంభంరాట్నం జ్ఞాపిక అందజేసిన జాయింట్ సెక్రటరీ శేషగిరి ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం :ఎమ్మెల్యే వెంకటగిరి

మార్చి16(శ్రీచక్ర)+వెంకటగిరి నియోజకవర్గం,బొప్పాపురం బీసీ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. చిన్నారులు, గర్భిణీలు మరియు మహిళలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ మంచి కార్యక్రమాలు అమలు చేయాలని ఆలోచనతో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా దేవాంగ అభ్యుదయ సేవా సంఘం జాయింట్ సెక్రటరీ శేషగిరి ఎమ్మెల్యేకు సంప్రదాయానికి ప్రతీకగా రాట్నం జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి టిడిపి పట్టణ అధ్యక్షులు అవ్వారు సత్యనారాయణ గారు పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీరామదాసు గంగాధర్, బోలిగల వెంకటసుబ్బయ్య, అరసూరు రమణయ్య, మూడో వార్డు కౌన్సిలర్ పొటేల ప్రభావతి, స్థానిక నాయకులు, సత్తలగిరి ప్రసాద్ వై మునిరఘు వై సంజీవయ్య జి రమణయ్య కార్యకర్తలు, మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## తిమ్మనాయుడుపాలెంలో ఎమ్మెల్యే సహకారంతో సిమెంట్ రోడ్డు పనులు.., శంకుస్థాపన చేసిన కోట మండల రైతు సంఘం అధ్యక్షులు మారంరెడ్డి.శ్రీధర్ రెడ్డి..,



కోట : మార్చి 16 (శ్రీ చక్ర):కోట మండలం తిమ్మనాయుడుపాలెం గ్రామం నందు 5 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి కోట మండలం రైతు అధ్యక్షులు మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోమవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఎన్నో ఏళ్లుగా రోడ్డు లేక అవస్థలు పడుతున్నామని గ్రామ ప్రజలు మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. తక్షణమే స్పందించిన మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సహకారంతో మారంరెడ్డి.శ్రీధర్ రెడ్డి రోడ్డు పనులు ప్రారంభించారు.రోడ్డు పనులు ప్రారంభం కావడంతోతిమ్మనాయుడుపాలెం గ్రామ ప్రజలు ఎమ్మెల్యే పాశిం.సునీల్ కుమార్ కి మండల రైతు అధ్యక్షులు మారంరెడ్డి. శ్రీధర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈసందర్భంగా మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సహకారంతో వేగంగా రోడ్డు పనులు ప్రారంభం కావడం జరిగిందన్నారు.తిమ్మనాయుడుపాలెం గ్రామ పంచాయితీ అభివృద్ధి కోసం తాను ముందుంటానని ప్రజలు కోసం పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం,త్వరలో మిగతా రోడ్ల నిర్మాణం కూడా పూర్తి చేస్తామని తిమ్మనాయుడుపాలెం పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తామని ప్రజలు నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని గ్రామ అభివృద్ధి మా లక్ష్యమని మారం రెడ్డి.శ్రీధర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ కన్వీనర్ మర్రి నాగభూషణం,గ్రామ కమిటీ అధ్యక్షులు నాగేళ్ల గురునాథం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ద్రాక్షారామంలో బిజేపి శ్రేణులు ఆధ్వర్యంలో పశిక్షణ మహాయాన్.పలువురు బిజెపి నేతలు హాజరు






రామచంద్రపురం, మార్చి 16( శ్రీచక్ర)రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామంలో రెండవ రోజు మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ అధ్యక్షతన మండల బిజెపి నాయకులు ఆధ్వర్యంలో వాసవీ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం లో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 కార్యక్రమం నిర్వహించారు.ప్రతీ మూడు సంవత్సరములకు ఒక్కసారి జరిగే ఈ ప్రశిక్షణ కార్యక్రమంలో ఏడు కాలాంశాలపై వక్తలు ప్రసంగించి స్థానిక బిజెపి కార్యకర్తలకు నాయకులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ భరత మాత,బిజెపి వ్యవస్థాపకుల చిత్ర పటాలకు పూలమాల వేసి,జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లా కార్యవర్గ సభ్యులు వాద్రేవు వెంకటరావు ఇంటి వద్ద స్థానిక బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి,కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ జెండా దిమ్మ పై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అనకాపల్లి బిజెపి ఇంచార్జి కర్రి చిట్టిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి, హసన్ బాద సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, జిల్లా ఐటి కన్వీనర్ బి.వి.ఆర్.చౌదరి జిల్లా కార్యవర్గ సభ్యులు వాద్రేవు వెంకటరావు,హరిబాబు, మండల ప్రధాన కార్యదర్శి పుల్లెల రామమూర్తి, దక్షిణ మూర్తి నియోజక వర్గ మండల బిజెపి అధ్యక్షులు,ఇంచార్జీలు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.విచ్చేసిన బిజెపి వక్తలకను, నేతలను కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి సతీష్ రావు ఘనంగా సత్కరించారు.,ఆర్ ఎస్ ఎస్ నాయకులు బి.వి.బిఎల్. నారాయణ చేతుల మీదుగా బిజెపి నాయకులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## జీతాలు ఇప్పించండి మహాప్రభో!

**కార్మిక శాఖ మంత్రి ఇలాకాలో కార్మికుల కష్టాలు ఏడు నెలలుగా జీతాలు లేక కార్మికులు ఎదురుచూపులు పస్తులతో అల్లాడుతున్న కుటుంబాలు గ్రీవెన్స్ లో కాకినాడ కలెక్టర్ కు పిర్యాదు**



కాజులూరు, మార్చి 16( శ్రీచక్ర)కాకినాడ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో గల భారీ రక్షిత మంచినీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులు ఏడు నెలలుగా జీతాలు లేక కష్టాలతో ఎప్పుడు ఇస్తారాని ఎదురుచూపులు చూస్తున్నారు . దీంతో సహనం కోల్పోయి సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రాతినిధ్య వహిస్తున్న రామచంద్రపురం నియోజకవర్గంలో కార్మికులు జీతాలు లేక అలమటించిపోతున్నారు . గొల్లపాలెం ఆర్ డబ్ల్యు ఎస్ స్కీం నందు సుమారు పదిమంది కార్మికులు పనిచేస్తున్నారు .కాజులూరు మండలం లో గొల్లపాలెం ఆర్ డబ్ల్యు ఎస్ స్కీం ద్వారా సుమారు 18 గ్రామాలకు ఇరవై ఒక్క ఆవాసాలకు త్రాగునీరు అందిస్తున్నారు .కార్మికులు అందరికి జీతాలు అందక కన్నీటి పర్యంతం అవుతున్నారు విశాఖపట్నం కు చెందిన ఆశ్రిత కన్స్ట్రక్షన్ కు గత సంవత్సరం జూన్ 10వ తేదీ 2025న టెండర్ ద్వారా సుమారు 60 లక్షల రూపాయలకు టెండర్ దక్కించుకున్నారు. ఈనెల 31వ తేదీతో కాంట్రాక్టు ముగియనుంది కానీ కాంట్రాక్టర్ కార్మికులకు సమయానికి జీతాలు ఇవ్వడం లేదు ఈ విషయంపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు నాయకులకు పలుమార్లు కార్మికులు తమ గోడు వెళ్ళబుచ్చుకున్నారు అయినప్పటికీ జీతాలు మాత్రం అంద లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన ధరలతో కుటుంబ పోషణ కష్టంగా ఉందని అప్పులు చేసుకుని జీవించవలసి వస్తుందని కార్మికుల వాపోయారు .దీనిపై ఆర్డబ్ల్యూఎస్ వాటర్ ట్యాంకు నందు ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్న ఏడిద సత్య వీర వెంకట నాగేశ్వరరావు( కన్నా) సోమవారం కాకినాడ జిల్లా కలెక్టర్ వకార్యాలయం నందు జరిగే గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ తాను గత 20 సంవత్సరముల నుండి ఆర్డబ్ల్యూఎస్ వాటర్ ట్యాంక్ వద్ద ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు తను ఐటిఐ ఎలక్ట్రిషన్ గా అప్రెంటీస్ పూర్తి చేసి ఉన్నానన్నారు గతంలో తనకు 17,500 జీతం ఇచ్చేవారని ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్ తనకు 15000 జీతం ఇస్తున్నాడన్నారు . తనకు ఇచ్చిన 15000 జీతం కాంట్రాక్టర్ ని అడిగినందుకు తిరిగి తీసివేసుకున్నాడని అన్నారు కార్మిక యాక్ట్ ప్రకారంగా తనకు 24 వేల రూపాయలు వేతనం చెల్లించాలని కార్మిక చట్టాలు అమలు జరగడం లేదని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు ఇప్పటికైనా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ తమ సమస్యను పరిష్కరించి జీతాలు ఇప్పించి తమ కుటుంబాలను పస్తుల బాధ నుండి రక్షించాలని ఆయన ఈసంధర్బంగా కోరారు.

## జగదాంబ తల్లి ట్రాలీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

జీలుగుమిల్లి మార్చి 16 (శ్రీ చక్ర)ఏలూరు జిల్లా జీలుగు మిల్లి మండల కేంద్రంలో హై స్కూల్ సెంటర్లో ఉన్న శ్రీ జగదాంబ తల్లి ట్రాలీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ యూనియన్ ప్రెసిడెంట్ చిట్లూరి పుల్లారావు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. వెంకటేశ్వరరావు, ఎస్సై క్రాంతి కుమార్ ప్రారంభించారు. ప్రజలకు వేసవి ఎద్దడి దృష్ట్యా ఈ చలివేంద్రాన్ని ఆటో యూనియన్ సభ్యులు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని సీఐ మరియు ఎస్ఐ అభినందించారు.ఈ కార్యక్రమంలో మనోజ్,జనార్దన్,రాము,నాగరాజు,శ్రీను, వి.శ్రీను, రవీంద్ర, నరసింహ, గోపి, ఆనంద్, వీరబాబు, చిరంజీవి, మోహన్, దేవుడు, సునీల్, యాసీన్, బోస్, రాంబాబు, వినోద్, దేవుడు శ్రీను, యేసు, సత్యనారాయణ, మరియు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.




### దేవాంగ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పీజీఆర్ఎస్‌లో వినతిసమాజ అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నాప కుమారస్వామి విజ్ఞప్తి



సూళ్లూరుపేట,మార్చి16(శ్రీచక్ర):దేవాంగ సమాజ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా దేవాంగ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ సూళ్లూరుపేట కు చెందిన దేవాంగ నాప కుమారస్వామి పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం సమర్పించారు.సమాజానికి విద్య, ఉపాధి, ఆర్థిక సహాయం వంటి పథకాలు అందించడానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు అవసరమని ఆయన తెలిపారు. దేవాంగ సమాజానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.కార్పొరేషన్ ఏర్పాటు జరిగితే దేవాంగుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఎంతో మేలు జరుగుతుందని నాప కుమారస్వామి పేర్కొన్నారు.

### శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి కి ప్రత్యేకంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శుభాకాంక్షలు తెలిపారు



వరదయ్యపాలెం మార్చ్ 16(శ్రీ చక్ర) అసోచాం సెజ్- పారిశ్రామిక మండళ్ల జాతీయ మండలి చైర్మన్‌గా శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి నియమించిన నేపథ్యంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.2026?27 సంవత్సరానికి ఏర్పాటైన భారత వాణిజ్య మరియు పరిశ్రమల సంఘం (అసోచామ్) అనుబంధ సెజ్- పారిశ్రామిక మండళ్ల జాతీయ మండలి చైర్మన్ గా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డిని నియమిస్తూఅసోచామ్ అధ్యక్షుడు నిర్మల్ కె.మిందా ఈ నూతన మండలి ప్రకటించారు.ఈ క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో డా. రవీంద్ర సన్నారెడ్డి అసోచామ్ జాతీయ మండలి (ఎస్ ఈ జెడ్ ఎస్) చైర్మన్‌గా నియమితులై, దాదాపు ఒక దశాబ్దం పాటు ఆ పదవిలో కొనసాగారని ఆదిమూలం గుర్తు చేశారు. 2018లో ఆయన జాతీయ (ఎస్ ఈ జెడ్ )విధాన కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. అదనంగా, 2010లో అసోచామ్ దక్షిణ ప్రాంతీయ మండలి స్థాపక చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి, దాదాపు పది సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగారిని ఎమ్మెల్యే వివరించారు.వెనుకబడిన ప్రాంతమైన సత్యవేడు నియోజకవర్గంలో శ్రీసిటీ ఏర్పాటు చేయడంతో పాటు దాని సమగ్ర అభివృద్ధి చేసిన ఘనత రవీంద్ర సన్నారెడ్డి కే దక్కుతుందని ఎమ్మెల్యే కొనియాడారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జనసేన యువనేత నాగేంద్ర భరోసా

**కాజులూరు మండలంలో మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్ ప్రకటన**

**నాగేంద్ర ప్రకటనతో విద్యార్థుల్లో నూతన ఉత్సాహం**

**నియోజకవర్గంలో ప్రజలు మన్ననలు అందుకుంటున్న నాగేంద్ర.సామాజిక సేవలో ముందుకు దూసుకు పోతున్న జనసేన యువనేత నాగేంద్ర**

కాజులూరు, మార్చి 16( శ్రీచక్ర)జనసేన యువనేత, డిఎన్ఎఫ్ వ్యవస్థాపకులు బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల సత్యనారాయణ తనయుడు దేగం నాగేంద్ర పదో తరగతి విద్యార్థులకు పరీక్షల జరుగుతున్న తరుణంలో తొలిరోజే ఒక ఆఫర్ ను ప్రకటించారు. ఈ మేరకు సోమవారం కాజులూరు మండలం గొల్లపాలెం సెంటర్ వద్ద ఆయన తణుకువాడ, ఐతపూడి హైస్కూల్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ఆరు ఆటోల ద్వారా పరీక్షా కేంద్రాల వద్దకు తీసుకువచ్చి ,ఇళ్ళకుచేర్చే విధంగా రవాణా సౌకర్యాన్ని కల్పించారు.ఇందులోబాగంగా ఆయన సోమవారం హైస్కూల్ వద్ద విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా తమ డిఎన్ఎఫ్ సంస్థ నుండి మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్ ను ఇవ్వనున్నట్లు విద్యార్థుల సమక్షంలోనే ప్రకటించారు . దీంతో విద్యార్థుల్లో మరింత నూతన ఉత్సాహం కలిగి పరీక్షలు ధైర్యంతో వ్రాసేందుకు ఉపయోగపడే విధంగా నాగేంద్ర భరోసా కల్పించడాన్ని పలువురు అభినందిస్తున్నారు.దీంతో విద్యార్థులు మరింత ఉత్సాహంతో సోమవారం పరీక్షలకు ఉత్సాహం ఉల్లాసంగా బయలుదేరి వెళ్లారు. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు సైతం పరీక్షా కేంద్రాలకు తరలిరావడం అక్కడ నాగేంద్ర ప్రకటనకు వారు సైతం సంతృప్తిని వ్యక్తం చేసి నాగేంద్ర విద్యార్థుల పట్ల చూపుతున్న సామాజిక సేవకు అభినందనలు తెలియజేశారు. సామాజిక సేవలో నేను సైతం అంటూ ఇప్పటికే పలు విధాలుగా ఆపన్నులను ఆదుకుంటున్న నాగేంద్ర ఈసారి విద్యార్థులను దృష్టిలో పెట్టుకునే యువతను ప్రోత్సహించడాన్ని ముఖ్యంగా నేటితరం విద్యార్థులను ఉత్తేజ పరిచే విధమైన స్కాలర్షిప్ ప్రకటనతో నియోజకవర్గంలో ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటున్నారు.



# కాజులూరు మండలంలో తొలిరోజు పది పరిక్షలు ప్రశాంతం

## ముగ్గురు గైర్హాజరు 573 మంది హాజరు
## పరిక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు
## స్క్వాడ్ రాకతో గొల్లపాలెం సెంటర్ వద్ద టెక్షన్...టెక్షన్...



కాజులూరు, మార్చి 16 ( శ్రీచక్ర)విద్యార్థి దశలో కీలకమైన పదవ తరగతి పరీక్షలు కాజులూరు మండలంలో సోమవారం తొలిరోజు ప్రశాంతంగా ప్రారంభ మయ్యాయి.పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో భాగంగా తొలి రోజు తెలుగు పరీక్ష జరిగింది.కాజులూరు మండల పరిధిలో 576 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉంది. కాగా ముగ్గురు గైర్హాజరై 573 మంది హాజరైనట్లు మండలం విద్యా శాఖ అధికారి డేవిడ్ తెలిపారు. కుయ్యేరు సెంటర్ నందు 138 కి నూరుశాతం హాజరు కాగా కాజులూరు సెంటర్ నందు 267 మందికి ఒకరు, గొల్లపాలెం సెంటర్ నందు 171 మంది విద్యార్థులకు ఇద్దరు గైర్హాజరు కావడంతో 169 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈవో డేవిడ్ తెలిపారు. ముందుగా గొల్లపాలెం పోలీస్ స్టేషన్ లో భద్రపరిచిన ప్రశ్న పత్రాలను ఎస్ హెచ్ ఓ సమక్షంలో ఆయా కేంద్రాలకు తరలించారు.అరగంట ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకున్నారు.మండలపరిదిలో గొల్లపాలెం , కాజులూరు, కుయ్యేరు ముడు సెంటర్లు ఏర్పాటు చేశారు.ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడంతోపాటు విద్యార్థులకు అవసరమైన మంచినీరు వసతిని ఏర్పాటు చేశారు.గొల్లపాలెం సెంటర్ కు స్పెషల్ స్క్వాడ్. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతతో పాటు 144 సెక్షన్ అమల్లో ఉంది. ఇది ఇలా ఉండగా కాజులూరు మండలంలో గొల్లపాలెం సెంటర్ కు తొలిరోజే జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భద్రతతో పాటు నిఘాలో భాగంగా స్పెషల్ స్క్వాడ్ రావడంతో పరీక్షా కేంద్రం వద్ద కొంతసేపు ఏం జరగనుందో అని టెన్షన్ ...టెన్షన్... వాతావరణం నెలకొంది. ఏది ఏమైనా కాజులూరు మండలంలో తొలిరోజు తెలుగు పరీక్ష ఆయా సెంటర్లో ప్రశాంతంగా ముగిసింది.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం






జీలుగుమిల్లి మార్చి 16 ( శ్రీ చక్ర) జీలుగుమిల్లి మండల కేంద్రంలో సోమవారం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి పరీక్షా కేంద్రం జీలుగుమిల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ వద్ద 220 పదవ తరగతి విద్యార్థులకు గాను 212 విద్యార్థులు హాజరయ్యారు. మిగతా 8 మంది విద్యార్థులు గైర హాజరు అయ్యారు. రెండవ పరీక్షా కేంద్రం ఏపీ టీ డబ్ల్యూ ఆర్ ఎస్ బర్రింకలపాడు స్కూలు వద్ద 180 విద్యార్థులకు గాను 164 మంది విద్యార్థులు హాజరయ్యారు. మరో16 మంది విద్యార్థులు గైరహాజరైనట్టు ఎంఈఓ 2 .ఎస్ బుచ్చియ్య తెలిపారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలం తో తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం పొట్టి శ్రీరాములు వారసులు పొట్టి సుబ్బారావు వెల్లడి

మార్కాపురం మర్చి16 (శ్రీ చక్ర (మార్కాపురం అమరజీవి పొట్టి శ్రీరాములు 125 జయంతి సందర్భంగా మార్కాపురం పట్టణంలోని రాచపూడి పుల్లయ్య సత్రం నందు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి వారి పొట్టి శ్రీరాములు.125 జయంతి. సందర్భంగా ఘన నివాళి అర్పించి న పొట్టి శ్రీరాములు కుటుంబ వారసులు .పొట్టి.సుబ్బారావు..ఈసందర్భంగా. ఆయన.మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోసం తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి తెలుగు వారికోసంఆమరణ నిరాహార దీక్ష చేసి అమరుడ య్యారు.. వారి త్యాగం వెలకట్టలేనిదని ఆంధ్ర రాష్ట్రం ఉన్నంతకాలం అమరజీవి పొట్టి శ్రీరాములు .ని మరువలేరని ఆయన అన్నారు.



# అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా విద్యార్థులకు ఎగ్జామ్. ప్యాడ్స్పంపిణి చేసిన బొంతల కృష్ణ దంపతులు





మార్కాపురం మార్చి 16 ( శ్రీ చక్ర)మార్కాపురంతర్లుపాడు మండలం చెన్నారెడ్డి పల్లి ఉన్నత పాఠశాల లో మరియు మోడల్ ప్రైమరీ పాఠశాల లోఆంధ్ర ప్రదేశ్ అవతరణ కోసం, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమర జీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్బంగా చెన్నారెడ్డి పల్లి గ్రామ నివాసి, మార్కాపురం నకు చెందిన బి.జె.పి మాజి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడుబొంతల కృష్ణ, ధర్మ పత్ని కుసుమాంబ వారి తల్లిదండ్రులు బొంతల చెంచయ్య, వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన ఆదియోగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలకలు మరియు ప్యాడ్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలలో 6 నుండి 9వ తరగతి విద్యార్థులందరికీ పరీక్ష అట్టలు బిస్కెట్లు పంపిణీ చేశారు. బొంతల కృష్ణ వారి దంపతులను ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రవిశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం భారతి దేవి ఉపాధ్యాయబృందంఘనంగా సన్మానించారు.విద్యార్థులందరికి బిస్కెట్స్, స్వీట్స్ అందించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు నరసింహారావు, పెరుమాళ్ళ కోటి మోహన్, చంద్ర శేఖర్ రెడ్డి, రమేష్, కిషోర్,.ప్రాధమికపాఠశాలప్రధానోపాధ్యాయులు భారతి దేవి, సుభాషిణి, ఇందిర ప్రసన్న కుమారి, అంగన్వాడీ టీచర్స్ నాగమణి,, గ్రామ పెద్దలు పేరం లక్ష్మణరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ముందస్తుగా తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి: ప్రజా పిర్యాదులు వేదిక లో జేసికి డా. ఏలూరి వినతి



మార్కాపురం: మార్చి 16 (శ్రీ చక్ర)మార్కాపురం జిల్లాలో వేసవి కాలంలో తలెత్తనున్న తాగునీటి సమస్య పరిష్కారానికి ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులును కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులుకు డాక్టర్ ఏలూరి వినతిపత్రాన్ని అందజేశా రు.వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో తాగునీటి సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నందున అధికారులు ముందుగానే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన లేఖలో పేర్కొన్నారు. పట్టణాలు మరియు గ్రామాలలో నీటి సరఫరా చేసే పైపులైన్లను పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని, పనిచేయని చేతి పంపులు (హ్యాండ్ పంపులు) మరమ్మత్తు చేయాలని కోరారు. వేసవికాలంలో నీటి అవసరం అధికంగా ఉండే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అవసరమైన ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని కూడా సూచించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు తాగునీరు మరియు పశుగ్రాసం కొరత ఏర్పడకుండా కూడా తగిన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. అధికారులు దీనిపై వెంటనే స్పందించి ప్రజలకు ఎటువంటి.ఇబ్బందులుకలగకుండా చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు డా. ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. కాగా ఈ వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్కు అందజేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గోళ్ల సతీశ్తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాదీ ఖానా నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి వైసీపీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్,



మార్కాపురం మార్చి 16 (శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలో పెండింగ్ లోనున్న షాదీ ఖానా నిర్మాణాన్ని వెంటేనే పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ గారికి వినతిపత్రం అందచెసిన వైసీపీ మైనార్టీ అధికారప్రతినిధి సయ్యద్ గౌస్ మొహిద్దీన్ కోరారు. అనేక సంవత్సరాలుగా ఈ షాదీ ఖానా పెండింగ్ లోనుందని ఆయన తెలిపారు. 2024 లో అన్నా రాంబాబు తన సొంత నిధులతో ఈ షాదీ ఖానా నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు ప్రయత్నించారని, కానీ సగం పూర్తయ్యేసరికి ఎన్నికల కోడ్ రావడంతో నాడు ఆ నిర్మాణం ఆగిపో యిందన్నారు. ఇపుడు కొత్త ప్రభుత్వం వచ్చినా షాదీ ఖానా నిర్మాణం మాత్రం ముందుకు కదలడం లేదన్నారు. మార్కాపురం పట్టణంలో మైనార్టీలు అధికంగా ఉన్నారని, షాదీ ఖానా నిర్మాణం పూర్తయి?తే వారికి ఇది ఎంతో కలిసివస్తుందని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు. ఇప్పటికైన ారాష్ట్రంలోని కూటమి సర్కార్ స్థానిక కలెక్టర్ గారు జోక్యం చేసుకొని ఈ షాదీ ఖానా నిర్మాణంను వెంటనే పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పదవతరగతి పబ్లిక్ పరీక్షలు అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్లు ప్రత్యేక పరిశీలకురాలు శ్రీమతి యన్ గీత తెలియజేసారు.

మార్కాపురం మార్చి 16 ( శ్రీ చక్ర)మార్కాపురం నందు ఈరోజు జరిగిన పదవతరగతి రెగ్యులర్.. మరియు సార్వత్రిక పరీక్షలను పరిశీలించిన ఆమె మార్కాపురం కేంద్రంగా జరిగిన పదకొండు కేంద్రాలలో రెగ్యులర్ విద్యార్థులు 2210 మందికి గాను 2198 మంది హాజరు అయ్యారు అని కాగా సార్వత్రిక పదవతరగతి పరీక్షలకు 210 మందికి గాను 173 మంది హాజరయ్యారు అని.. ఆయా కేంద్రాలలో విద్యార్థులకు వేసవి దృష్ట్యా త్రాగునీరు. వైద్య సేవలు ఏర్పాటు చేసినట్లు.. పరీక్ష కేంద్రాల వద్దపకడ్బందీగాపోలీసుబందోబస్తు ఏర్పాటు చేసామని..సెక్షన్ 144 కూడా అమలులో ఉన్నట్లు తెలియజేసారు..విద్యార్థులు ఒత్తిడినిఅధిగమించడానికి..షెడ్యూల్.ల ఎచక్కగారూపొందించారని తెలిపారు.. ఈరోజు తనతో పాటు మరో రెండు స్క్వాడ్ బృందాలు పరీక్షా కేంద్రాలను పరిశీలించారని తెలిపారు.



# వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమం




మార్కాపురం మార్చి 16 ( శ్రీ చక్ర)మార్కాపురం వాసవి విజన్ క్లబ్, వారు 58 రోజులపాటు ఆంధ్ర రాష్ట్ర కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాపిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగింది. తదుపరి గాంధీజీ విగ్రహమునకు పూలమాలలు సమర్పించడము జరిగినది, ఈ కార్యక్రమము రాచపూడి పుల్లయ్య ధర్మ సత్రము నందు గల పొట్టి శ్రీరాములు మరియు గాంధీజీ విగ్రహములకు కార్యక్రమము చేయడము జరిగినది, తదుపరి ప్రాంగణము వద్ద ప్రజలకు మిఠాయిలు పంచడము జరిగినది, ఈ కార్యక్రమమునకు ప్రెసిడెంట్: కామిశెట్టి వెంకట నవీన్ కుమార్, సెక్రటరి కొత్తమాసు వెంకట మురళీకృష్ణ, ట్రెజరర్: అన్నా రవికుమార్, వైస్ గవర్నర్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరి వెంకటేశ్వర్లు, క్లబ్ మెంబర్స్. :రామడుగు.వెంకటసుబ్బయ్య ,.ఊటుకూరిగురవయ్య, మైలవరపు సుబ్రహ్మణ్యం, మరియు మరి కొంతమంది పుర ప్రముఖులు పాల్గొనడము జరిగినది.

# బాధ్యతారహితంగా ఎందుకు విధులు నిర్వహిస్తున్నారు ప్రధానోపాధ్యాయుడు పై చర్యలు తీసుకోవాలి షేక్ వలి డిమాండ్



మార్కాపురం మార్చి 16 (శ్రీ చక్ర)మార్కాపురం తుమ్మలచెరువు గ్రామం జెడ్పిహెచ్ ఉన్నత పాఠశాల సంబంధించినటువంటి వాచ్మెన్ ఫిబ్రవరి నెల 22 నుంచి మార్చి ఎనిమిదో తారీకు వరకు తను విధులకు దూరం ఉండగా తుమ్మలచెరువు ప్రధానోపాధ్యాయుల వారికి అడిగి ప్రశ్నించగా వారు సరైనటువంటి సమాధానం ఇవ్వని కారణంగా ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారులకు మరియు మార్కాపురం జిల్లా ప్రజా సమస్య వేదికలో ఇరువురి పై చర్యలు తీసుకోవాల్సిందిగా ఓ వినతి పత్రాన్నైతే ఇవ్వడం జరిగింది. ఆ నైట్ వాచ్ మెన్ కు సంబంధించి అతడికి సెలవు లో ఉన్నాడా అని ప్రధాన ఉపాధ్యాయులు వారికి అడగగా అతడు ఈనెల 13 నుంచి సెలవులో ఉన్నట్లు పేర్కొన్నారు. మరి ఆ వ్యక్తి విధుల్లోకి చేరి దాదాపు రెండు నెలలు అవుతున్నాయి విధుల్లోకి చేరిన వెంటనే ఆ వ్యక్తికి విద్యా కమిటీ వారి తీర్మానం మరి వారికి తెలపకుండా ప్రధానోపాధ్యాయులు ఆ వ్యక్తికి సెలవు ఎలా ఇచ్చారని ఆ విద్యా కమిటీ వ్యక్తులు ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి కి వారి సమస్యను తెలుపగా వారు తమ సమస్యను ప్రభుత్వాధికారుల దృష్టికి మరోసారి తీసుకువెళ్లాలని విన్నపం చేయగా. ఈరోజు మార్కాపురం జిల్లా ప్రజా సమస్యల వేదికల్లో సబ్ డివిజన్ కలెక్టర్ కి ఈ సమస్య మీద వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ జడ్.పి. హెచ్ ఉన్నత పాఠశాలలో దశాబ్దాలకు చెందిన తుమ్మలచెరువు గ్రామ ఉన్నత పాఠశాలలో ఆ విద్యార్థుల రికార్డులు మరియు ప్రస్తుతం ఉన్నటువంటి విద్యార్థుల విలువైన టు వంటి ఆ డాక్యుమెంట్లు ఉన్నాయి వాటికి నష్టం వాటిల్లితే ఎవరు బాధ్యులు అంటూ ప్రధాన ఉపాధ్యాయుల వారికి ప్రశ్నించడం జరిగింది.


# ఏకాగ్రత్త,సమయస్ఫూర్తి తో పరీక్షలు వ్రాయాలి

## పదవ తరగతి పరీక్షలు వ్రాయబోతున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్..ధనంకుల..హరిబాబు యాదవ్..

మార్కాపురం మార్చి 16 (శ్రీ చక్ర)మార్కాపురం నేటి నుంచి ప్రారంభం కానున్న 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాయబోతున్న విద్యార్థిని,విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ అని 16 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ధనంకుల హరిబాబు యాదవ్ సోమవారం న ఒక ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా ధనంకుల హరిబాబు యాదవ్ మాట్లాడుతూ పరీక్షల్లో ఎక్కడ కూడా ఒత్తిడికి గురి గాకుండా,ప్రశాం తత,ఏకాగ్రత, ఆత్మవిశ్వాసంతో పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసి,తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకుసూచించార ు.సంవత్సరం పొడవునా చేసిన కృషి ఫలితాన్ని చూపించే సమయం ఇదేనని తెలిపారు.ప్రతి విద్యార్థి ప్రశాంతంగా ప్రశ్నపత్రాన్ని క్షుణ్ణంగా చదివి సమాధానపరిచి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు.పరీక్షలకు వెళ్లే ముందు తగినంత నీరు తాగడం,తేలికపాటి ఆహారం తీసుకోవడం,సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు...



# రాత్రిపూట సరిగ్గా నిద్ర పట్టడం లేదా.. వీటితో చెక్, ఇక హాయిగా..!!



చాలా మంది నిద్రలేమి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ఒత్తిడి, ఫోన్ లను ఎక్కువగా ఉపయోగించడం, శరీరానికి తగినంత శ్రమ లేకపోవడం ప్రధాన కారణాలుగా గుర్తించారు. అదే సమయంలో తీసుకొనే ఆహారం సైతం నిద్ర పైన ప్రభావం చూపిస్తుంది. రాత్రి నిద్రకు సహాయం చేసే కొన్ని రకాల సూపర్ ఫుడ్స్ గురించి నిపుణులు సూచిస్తున్నారు. వీటి ద్వారా నిద్రలేమి సమస్యకు చెక్ పెట్టి.. ప్రశాంతమైన నిద్ర సొంతం చేసుకోవచ్చని చెబుతున్నారు. రాత్రి సమయంలో మంచి నిద్ర కావాలంటే మన లైఫ్ స్టైల్ లో కొన్ని మార్పులు చేసుకోవాలని. గాఢ నిద్రకు మేలు కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయి. వాటిల్లో బాదంపప్పు ఒకటి. దీనిలో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది మెరుగైన నిద్రకు, విశ్రాంతికి తోడ్పడే ఖనిజం. సాయంత్రం 5 నుండి 7 గంటల సమయంలో నానబెట్టి తొక్క తీసిన బాదంపప్పును తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల రాత్రి సమయంలో మేల్కొనడం తగ్గడంతో పాటు నాణ్యమైన నిద్రను సొంతం చేసుకోవచ్చు. అరటిపండ్లు కూడా నిద్రపోవడానికి ఉపకరిస్తాయి. భోజనం తరువాత లేదా రాత్రి భోజనం తరువాత అరటిపండును తీసుకోవడం వల్ల తగినంత విశ్రాంతిని పొందవచ్చు. ఇక నిద్రపోయే ముందు గోరు వెచ్చని పాలల్లో పసుపు కలిపి తీసుకోవడం వల్ల సహజంగా ప్రశాంతమైన నిద్రను సొంతం చేసుకోవచ్చు. ఇందులో చిటికెడు జాజికాయ పొడిని కలిపి తీసుకోవడం వల్ల తక్కువ నిద్ర ఉన్న వారికి ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతున్నారు. జీవనశైలి.. ఆహారపు అలవాట్ల మార్పుతో మంచి నిద్ర కాగా, నిద్రకు ఉపయోగపడే మరో ఆహారం చెర్రీలు. ఇవి శరీరాన్ని చల్లబరిచే శక్తిని కలిగి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మెలటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. సాయంత్రం సమయం లో తాజా చెర్రీపండ్లను తీసుకోవడం వల్ల రాత్రి సమయంలో సహజంగా నిద్ర వస్తుందని వైద్యులు తెలియజేస్తున్నారు. ఇటువంటి ఆహారాలను తీసుకుంటూనే జీవనశైలిలో మార్పులు కూడా చేసుకోవాలి. రాత్రిపూట స్క్రీన్ వాడకాన్ని తగ్గించడం, కెఫిన్ ను తక్కువగా తీసుకోవడం, రాత్రి సమయంలో ఆలస్యంగా భారీ భోజనాలు చేయడాన్ని తగ్గించడం, ఒత్తిడిని అదుపులో ఉంచుకోవడం వంటి వాటిని పాటించడం వల్ల సహజంగా నిద్రను సొంతం చేసుకోవచ్చు. అలాగే ఒకే సమయానికి నిద్రించడం, మేల్కొవడం వంటి వాటిని అలవాటు చేసుకోవాలి. ఇలా తగిన ఆహారాన్ని తీసుకుంటూ, చక్కటి జీవనశైలిని పాటించడం వల్ల నిద్ర సమస్యల నుండి సహజంగా బయటపడవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.



# బేబీ ఆలూతో కర్రీ.. ఇలా చేస్తే మళ్లీ మళ్లీ కావాలంటారు..!



సాధారణ ఆలూతో కర్రీ చేసుకుంటాం. ఆలూ ఫ్రై, ఆలూ కుర్మా ఇలా రకరకాలుగా చేసుకుంటారు. అయితే ఆలూ కంటే కూడా బేబీ ఆలూలో పోషకాలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ ఆలూ కర్రీ టేస్ట్ లోనూ సాధారణ ఆలూ కంటే బ్రహ్మాండంగా ఉంటుందని వివరిస్తున్నారు. మరి ఈ టేస్టీ ఆలూ కర్రీ తయారీ విధానం ఏంటి..? కావాల్సిన పదార్థాలు తెలుసుకుందాం.. బేబీ ఆలూ కర్రీ తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. చిన్న ఆలు గడ్డలు (బేబీ ఆలూ) అరకిలో, టొమాటో గుజ్జు అర కప్పు, కారం ఒక టేబుల్ స్పూన్, ఉప్పు తగినంత, నిమ్మరసం ఒక టేబుల్ స్పూన్, నూనె సరిపడా, కొత్తిమీర తరుగు పావు కప్పు, పసుపు చిటికెడు, పెరుగు ఒక కప్పు, చాట్ మసాలా ఒక టేబుల్ స్పూన్, గరం మసాలా ఒక టీస్పూన్ తీసుకోవాలి. ఇప్పుడు బేబీ ఆలూ కర్రీ తయారీ విధానం చూస్తే.. ముందుగా ఆలు గడ్డలను ఉడకబెట్టి పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత ఆలు గడ్డలను పొట్టు తీసి చాకు లేదా గరిటెతో అక్కడక్కడా గాట్లు పెట్టుకోవాలి. అలా నిమ్మరసం, ఉప్పు కలుపుకుని పావుగంట పాటు నానబెట్టుకోవాలి. ఇప్పుడు మరో గిన్నెలో పెరుగు, చాట్ మసాలా, పసుపు, గరం మసాలా, ఉప్పు, కారం వేసి బాగా మేరినేట్ చేసుకోవాలి. మరిన్ని కనుగొనండి ట్రావెల్ ప్యాకేజీలు టూర్స్ ఆరోగ్య బీమా పాలసీలు మనీ మేనేజ్‌మెంట్ చిట్కాలు జ్యోతిష్య సేవలు ఆన్‌లైన్ ఇప్పుడు ఆ మిశ్రమంలో ఆలు గడ్డలను వేయాలి. స్టవ్ వెలిగించుకుని గిన్నె పెట్టుకుని నూనె వేసి వేడిచేసుకోవాలి. నూనె వేడెక్కిన తర్వాత అందులో ఆలు గడ్డల మిశ్రమాన్ని వేయాలి. అలా వేగనిచ్చి రెండు నిమిషాల తర్వాత టమాటో గుజ్జును వేసి మూత పెట్టుకోవాలి. ఇప్పుడు కర్రీ దగ్గరికి ఉడికిన తర్వాత అందులో కొద్దిగా కొత్తిమీర చల్లితే సరి.. సూపర్ టేస్టీ బేబీ ఆలూ కర్రీ రెడీ అయినట్టే..

# "గోంగూర ఎండు రొయ్యల కూర".. బెస్ట్ ఛాయిస్ !




తెలుగు రాష్ట్రాల్లోని వంటలలో గోంగూరకు ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది. గోంగూరలో ఉన్న పులుపు రుచికి ఏ ఇతర ఆకుకూరతో పోల్చలేము. ఇది సహజమైన విటమిన్ అ, ఐరన్, యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. అందుకే, గోంగూర వంటకాలు రుచి మాత్రమే కాకుండా ఆరోగ్యానికి కూడా మంచివిగా ఉంటాయి. గోంగూరతో చేసిన వంటకం కూడా జీర్ణక్రియకు సహకరిస్తుంది, వేడి తక్కువగా ఉండేలా చేస్తుంది. అలాగే రక్తహీనతను తగ్గించడంలో సహాయపడుతుంది. కాగా గోంగూర పప్పు, గోంగూర పచ్చడి, గోంగూర చికెన్, గోంగూర మటన్, గోంగూర రొయ్యలు ఇలాంటివి మనకు తెలిసిందే సాధారణంగా మామూలు చికెన్, మటన్ కంటే కూడా సీఫుడ్ లతో గోంగూర కొత్తగా ఉంటుంది. ముఖ్యంగా గోంగూరతో కలిపి చేసే రొయ్యల కూర అక్కడి సంప్రదాయ వంటకాల్లో ఒకటిగా నిలుస్తుంది. గోంగూరలోని పులుపు, రొయ్యల మృదుత్వం కలిసి ఈ కూరకు అదిరిపోయే రుచిని ఇస్తాయి. అన్నంతో తింటే అసలైన గోదావరి టచ్ కనిపిస్తుంది. అందుకే "గోంగూర ఎండు రొయ్యల కూర" రెసిపీ మీకోసం ప్రత్యేకంగా.. మరిన్ని కనుగొనండి స్పోర్ట్స్ పరికరాలు ఆన్‌లైన్ వ్యాపార ప్రారంభ సలహాలు క్రీడా వార్తలు గిజ్మోట్ సమీక్షలు ' కావలసిన పదార్థాలు.. ఎండు రొయ్యలు - 250 గ్రాములు (శుభ్రం చేసినవి) గోంగూర - 2 కట్టలు ఉల్లిపాయలు - 2 (సన్నగా తరిగినవి) పచ్చిమిర్చి - 3 నుంచి 4 (చీల్చినవి) అల్లం-వెల్లుల్లి పేస్ట్ - 1 టేబుల్ స్పూన్ పసుపు -½ టీస్పూన్ కారం - 1 నుంచి 1½ టీస్పూన్లు (రుచికి అనుగుణంగా) ఉప్పు - అవసరానికి నూనె - 3 టేబుల్ స్పూన్లు కరివేపాకు - 1 రెమ్మ కొత్తిమీర - కొద్దిగా (తరిగినది) ఆవాలు -½ టీస్పూన్ ఎండుమిర్చి - 2 వెల్లుల్లి రెబ్బలు - 6 నుంచి 8 (నలిగినవి) తయారీ విధానం.. పాన్‌లో ఒక టేబుల్ స్పూన్ నూనె వేడి చేసి ఎండు రొయ్యలను లేతగా వేయించాలి. పూర్తిగా వేయించాల్సిన అవసరం లేదు. వేయించిన రొయ్యలను పక్కన పెట్టుకోవాలి. ంటలవతీబితిబవఎవనిబి అదే పాన్‌లో మిగతా నూనె వేసి వేడి చేయాలి. ముందుగా ఆవాలు, ఎండుమిర్చి, వెల్లుల్లి రెబ్బలు వేసి మంచి వాసన వచ్చే వరకు పోపు పెట్టాలి. ఇప్పుడు ఉల్లిపాయలు, కరివేపాకు, పచ్చిమిర్చి వేసి ఉల్లిపాయలు గోధుమ రంగులోకి మారే వరకు వేయించాలిఅల్లం-వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చివాసన పోయే వరకు బాగా వేయించాలి. ఇప్పుడు ఉడికించి నూరిన గోంగూర, కారం, పసుపు, ఉప్పు వేసి బాగా కలిపి 5 నిమిషాలు మగ్గనివ్వాలి. ఇందులో ముందుగా వేయించిన ఎండు రొయ్యలను వేసి మెల్లగా కలపాలి. మూత పెట్టి సన్నని మంట మీద 8-10 నిమిషాలు ఉడికించాలి. కూర బాగా దగ్గర పడిన తర్వాత చివరగా కొత్తిమీర చల్లి స్టవ్ ఆఫ్ చేయాలి. వడ్డించే విధానం.. ఈ గోంగూర ఎండు రొయ్యల కూర వేడి వేడి అన్నంతో అద్భుతంగా ఉంటుంది. రసంతో ఉండేలా ఇష్టమైతే కొద్దిగా నీరు కలిపి ఉడికించవచ్చు. చపాతీలు లేదా జొన్న రొట్టెలతో కూడా బాగా సరిపోతుంది.


# అల్లం టీ , లెమన్ టీ..ఎవరికి ఏది మేలు చేస్తుంది..!!



ప్రతీ ఇంటా ఉదయం వేళ టీ ఉండాల్సిందే. చాలా మందికి ఉదయం లేవగానే టీ లేకుండా రోజు ప్రారంభం కాదు. ఉదయం నుంచి రాత్రి వరకు పలు సందర్భాల్లో టీ తాగేవారు చాలా మంది కనిపిస్తారు. ఆరోగ్యం పైన అవగాహన పెరుగుతున్న కొద్దీ టీ తీసుకునే వారి అభిరుచుల్లోనూ మార్పు కనిపిస్తోంది. చాలా మంది ఈ మధ్య కాలంలో అల్లం టీ.. లెమన్ టీ వైపు ఆసక్తి చూపుతున్నారు. గ్రీన్ టీ వినియోగం బాగా పెరిగింది. దీంతో.. అసలు ఆరోగ్య పరంగా అల్లం టీ.. లెమన్ టీ ల్లో ఏది ఎవరికి మంచిదనే సందేహాలకు నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు టీ అనేది ప్రతీ ఒక్కరి జీవితంలో కామన్ అయిపోయింది. సాధారణ టీ కంటే ఈ మధ్య కాలంలో అల్లంటీ, లెమన్ టీ తీసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ సమయంలో ఈ రెండు రకాల టీల కోసం ఎక్కువ సంఖ్యలో మొగ్గు చూపుతున్నారు. అల్లంలో ఉండే జింజెరాల్స్ శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. కీళ్ల నొప్పులు, మోకాళ్ల వాపు, గొంతు నొప్పి లేదా దగ్గు ఉన్నప్పుడు ఉదయాన్నే అల్లం టీ తాగడం శరీరానికి ఉపశమనంగా మారుతుంది. అదే విధంగా భోజనం తర్వాత లేదా ఉదయాన్నే తాగితే అజీర్తి, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. వాపును తగ్గించడంలోనూ సహాయపడుతుంది. అదే విధంగా అల్లం టీ శీతా కాలంలో శరీర వేడిని తగ్గించి...శరీరానికి శక్తిని అందిస్తుందని చెబుతున్నారు. కాగా.. నిమ్మకాయలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరాన్ని లోపల నుండి శుభ్రం చేస్తుంది. బరువు తగ్గాలనుకునేవారికి లెమన్ టీ బెస్ట్ ఆప్షన్ గా స్పష్టం చేస్తున్నారు.మరిన్ని కనుగొనండి రాష్ట్ర వార్తలు ప్రకటనల సేవలు వెబ్‌సైట్ ఆరోగ్య బీమా పాలసీలు ట్రావెల్ ప్యాకేజీలు ప్రయోజనాలు.. పరిమితులు దీంతో పాటుగా శరీరపు ఫ్యాట్ ద్రవ్యం త్వరగా శక్తిగా మారుతుంది. పని ఒత్తిడిలో ఉన్నవారికి లెమన్ టీ వాసన మనసును ప్రశాంతంగా చేస్తుంది. శరీరంలోని విషతుల్యాలు బయటకు పంపేందుకు దోహదం చేస్తుంది. దీని ద్వారా చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. ఉద్యోగాల్లో.. ఇతర సమస్యల్లో ఒత్తిడి.. అలసటగా ఉన్న సమయంలో లెమన్ టీ మూలు చేస్తుంది. ఆలోచనల ను ఫ్రెష్ గా మార్చేందుకు దోహద పడుతుంది. జలుబు, అలసట, అజీర్తి సమస్య ఉంటే అల్లం టీ. బరువు తగ్గడం, మానసిక చురుకుదనం, చర్మ శ్రేయస్సు కోసం లెమన్ టీని తీసుకోవచ్చని నిపుణులు తెలుపుతున్నారు. తయారీలో చేసే సాధారణ తప్పు చాలామంది టీని గంటల తరబడి మరిగిస్తూ ఉంటారు. ఇలా మరిగించటం ద్వారా అల్లం.. నిమ్మలోని ఔషధ గుణాలు తగ్గిపోతాయి. నీటిని మరిగించాక అల్లం తురుము లేదా నిమ్మరసం వేసి రెండు నిమిషాలు మూత పెట్టి ఉంచడం ద్వారా పోషకాలు అందులోని ఉండిపోతాయి. వయసు.. సమస్యల ఆధారంగా ఏ టీ తాగాలో ఎంపిక చేసుకోవటం ఉత్తమమని నిపుణులు వెల్లడిస్తున్నారు.




# నయా స్టైల్ లో 'గార్లిక్ చికెన్ కర్రీ'.. ఇదొక్కటి యాడ్ చేస్తే టేస్ట్ నెక్స్ట్ లెవెల్..!



చికెన్ అంటే చాలామందికి నోరూరుతుంది. చికెన్ ను పిల్లలు, పెద్దలు ఇష్టంగా తింటారు. చికెన్ తో ఎలాంటి రకాల వంటలు చేసినా టేస్టీగానే ఉంటుంది. మరి చికెన్ తో నోరూరించే నయా స్టైల్ 'గార్లిక్ చికెన్ కర్రీ' ఎప్పుడైనా తిన్నారా..? ఈ వంటను తయారు చేసుకోవడం కూడా సులువే.. మరి ఎలా చేయాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? ఇప్పుడు తెలుసుకుందాం.. 'గార్లిక్ చికెన్ కర్రీ' తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. చికెన్ అరకిలో, వెల్లుల్లి రెబ్బలు గుప్పెడు, అల్లం వెల్లుల్లి పేస్టు ఒక టేబుల్ స్పూన్, కార్న్‌ఫ్లోర్ ఒక టేబుల్ స్పూన్, ఉప్పు, కారం తగినంత, నూనె తగినంత, పచ్చిమిర్చి నాలుగు లేదా ఐదు, కరివేపాకు కొద్దిగా, కొత్తిమీర తురుము తీసుకోవాలి. గార్లిక్ చికెన్ కర్రీ తయారీ విధానం చూస్తే.. ముందుగా చికెన్ తీసుకుని నీటిలో శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత చికెన్ మిశ్రమానికి ఉప్పు, కారం, పసుపు, వెల్లుల్లి పేస్టును పట్టించి ఒక గిన్నెలో పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత స్టవ్ ఆన్ చేసి గిన్నె పెట్టుకోవాలి. ఆ తర్వాత అందులో నూనె వేసుకోవాలి. నూనె వేడెక్కిన తర్వాత చికెన్ ముక్కలను వేసి సన్నని మంటపై వేయించుకోవాలి" మరిన్ని కనుగొనండి వెల్లుల్లి గార్లిక్ అనీనీనితివ అల్లం కోడి కూర కర్రీ మిరియాల వండిన అన్నం ఇష్త్రతిఇనవని ఇప్పుడు వేరే గిన్నె తీసుకోవాలి.

# గ్యాస్ తో అవసరం లేని, వండనవసరం లేని బ్రేక్ ఫాస్ట్ లు.. ట్రై చెయ్యండి!




వంట గ్యాస్ లేకుండా వంట చేయడం చాలా కష్టం. ఇళ్లల్లో ఇప్పుడు గ్యాస్ కొరత నేపథ్యంలో వంటలు విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది ఈరోజు మనం స్టవ్ వెలిగించాల్సిన అవసరం లేకుండా చేసే కొన్ని బ్రేక్ ఫాస్ట్ లను తెలుసుకుందాం. ఈ బ్రేక్ ఫాస్ట్ లు ఆరోగ్యంతో పాటు, మన ఆకలిని కూడా తీరుస్తాయి. పెరుగుతో అల్పాహారం పెరుగుతో మనం చేసుకునే ఒక బ్రేక్ ఫాస్ట్ మనకు ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. చల్లని చిక్కటి పెరుగును తీసుకొని అందులో అరటిపండు ముక్కలు, డ్రై ఫ్రూట్స్, గింజలు వేసి బాగా మిక్స్ చేసి, అందులోని తేనె లేదా బెల్లం వేసి తీసుకుంటే ఇది మన శరీరానికి కావలసిన ప్రోటీన్, క్యాల్షియం, తోపాటు శక్తిని కూడా ఇస్తుంది. ఓవర్ నైట్ ఓట్స్ తో అల్పాహారం ఓవర్ నైట్ ఓట్స్ కోసం ఒక సీసా తీసుకుని అందులో రోల్డ్ ఓట్స్ ను పాలు లేదా పెరుగు వేసి నానబెట్టాలి. అందులో నానబెట్టిన చియా సీడ్స్, డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్, తేనె కలుపుకొని, ఫ్రిజ్లో పెట్టుకొని ఉదయాన్నే ఈ మిశ్రమాన్ని బ్రేక్ ఫాస్ట్ కింద తింటే మంచి సులభమైన రుచికరమైన అల్పాహారం అవుతుంది. మొలకలతో అల్పాహారం అధిక ప్రోటీన్ ఉండే సులభంగా జీర్ణమయ్యే పెసలు శనగలు వంటి వాటిని నీళ్లలో నానబెట్టుకోవాలి . రాత్రంతా నానిన వాటిని మొలకలు వచ్చే వరకు ఒక తడిగుడ్డలో చుట్టి పెట్టుకోవాలి. మొలకలు వచ్చిన తర్వాత వాటిని శుభ్రంగా కడిగి నీరు లేకుండా చేసి, కీర దోసకాయ, టమాటా, ఉల్లిపాయ, తురిమిన క్యారెట్ వెయ్యాలి. ఆరోగ్యంగా ఉండే ఈ బ్రేక్ ఫాస్ట్ లు కొద్దిగా నిమ్మరసం కొద్దిగా సాల్ట్ కొంచెం జీలకర్ర పొడి ఆలివ్ ఆయిల్ వేసి మిక్స్ చేసి ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ కింద తింటే కడుపు నిండుగా ఉండటమే కాకుండా ఆరోగ్యంగా కూడా ఉంటాం. గ్యాస్ కొరత వేళ ఇంట్లో ఉన్న వంట గ్యాస్ ను ఊరికే వేస్ట్ చేయక, చాలా సింపుల్ గా, ఆరోగ్యంగా ఉండే ఈ బ్రేక్ ఫాస్ట్ ని కచ్చితంగా ట్రై చేయండి.

# స్పోర్ట్స్ న్యూస్

## ఐసీసీ ట్రోఫీని దొంగలించి ఇంటికి తెస్తారా ..

### పాక్ క్రికెట్ బోర్డుపై మాజీ ప్లేయర్ విమర్శలు



ఇస్లామాబాద్: బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను పాకిస్థాన్ 2-1 తేడాతో కోల్పోయిన విషయం తెలిసిందే. మిర్పూర్‌లో ఆదివారం జరిగిన మూడో వన్డేలో పాక్ కెప్టెన్ సల్మాన్ ఆఘా సెంచరీ కొట్టినా.. ఆ మ్యాచ్‌లో పాక్ 11 రన్స్ తేడాతో ఓటమి చవిచూసింది. దీంతో పాకిస్థాన్ మాజీ క్రికెటర్లు జట్టు తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సెలెక్టర్‌గా పనిచేసిన కమ్రాన్ అక్మల్ పాక్ జట్టుపై విరుచుకుపడ్డారు. పాక్ పరిస్థితి మరీ దారుణంగా తయారైందని, ఇప్పుడు పాక్‌తో ఆడేందుకు నెదర్లాండ్స్ కూడా ఆసక్తిగా ఉందని, మనల్ని ఓడించి ఆ జట్టు టెస్ట్ హోదా సంపాదిస్తుందని, పాక్ క్రికెట్ పరిస్థితి ఇంత దారుణంగా మారిందని అక్మల్ విమర్శించారు. మూడో వన్డేలో బంగ్లాదేశ్ ఈజీగా 350 స్కోర్ చేసేదని, కానీ ఆ జట్టు కేవలం 290 మాత్రమే చేసిందని, లింటన్ దాస్ నెమ్మదిగా ఆడాడని, అయినా మనం మ్యాచ్ కోల్పోయామని విమర్శించారు.పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చీఫ్ మోషిన్ నఖ్వీపై అక్మల్ తీవ్ర విమర్శలు చేశారు. ఆసియాకప్‌లో ఇండియా గెలిచినా.. ఇంకా ఆ ట్రోఫీని భారత్‌కు ఇవ్వలేదు. ప్రస్తుతం ఆ ట్రోఫీ ప్రస్తుతం నఖ్వీ ఆఫీసులో ఉన్న విషయం తెలిసిందే. ప్రత్యర్థులను మ్యాచుల్లో ఓడించకుంటే, ఐసీసీ ట్రోఫీని ఇంటికి ఎత్తుకొస్తారా అని అక్మల్ పరోక్షంగా పాక్ బోర్డును విమర్శించారు. ఓ టీవీ చర్చలో పాల్గొన్న అక్మల్ తీవ్ర స్థాయిలో పాక్ బోర్డు తీరును ఖండించారు. ఫస్ట్ వన్డేలో బంగ్లాదేశ్ 8 వికెట్ల తేడాతో నెగ్గింది. రెండో వన్డేలో పాక్ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో విజయం సాధించింది. ఇక కీలకమైన మూడో వన్డేలో 11 రన్స్ తేడాతో పాక్ ఓడింది.

## చిన్నస్వామికి తొలగిన అడ్డంకులు.. ఐపీఎల్ మ్యాచ్‌లకు అనుమతించిన ప్రభుత్వం..!




చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్‌మ్యాచ్‌లకు అన్ని అడ్డంకులు తొలగిపోయాయి. షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి ఈ మైదానంలో ఆరంభ మ్యాచ్ జరగడంపై నెలకొన్న సందేహాలకు తెరపడింది. దాదాపు ఏడాది కాలంగా ఒక్క మ్యాచ్‌కు నోచుకోని చిన్నస్వామిలో ఐపీఎల్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. ప్రభుత్వం సోమవారం కర్నాటక క్రికెట్ సంఘానికి అధికారికంగా అనుమతులు జారీ చేసింది. ఈ విషయాన్ని 'క్రిక్‌బజ్'తో కేఎస్‌సీఏ సెక్రటరీ సంతోష్ మీనన్ వెల్లడించాడు.ఐపీఎల్ మ్యాచ్‌ల నిర్వహణకు చిన్నస్వామి స్టేడియం సిద్ధమవుతోంది. తొక్కిసలాటతో అప్రతిష్టపాలైన ఈ మైదానానికి పూర్వవైభవం తీసుకొస్తామని మాటిచ్చిన కర్నాటక ప్రభుత్వం ఐపీఎల్‌కు పచ్చజెండా ఊపింది. మైదానంలోని నిర్మాణపరమైన మార్పుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన నిపుణుల కమిటీ.. ప్రభుత్వానికి సానుకూలంగా నివేదిక సమర్పించింది. దాంతో.. చిన్నస్వామిలో ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించేందుకు రాష్ట్ర పభ్రుత్వం అధికారికంగా అనుమతి ఇచ్చింది.'ఈ రోజు ఉదయం విధాన సభలో మంత్రి డాక్టర్.జీ.పరమేశ్వర్, నిపుణుల కమిటీ ప్రతినిధులు, కర్నాటక క్రికెట్ సంఘం, ఆర్సీబీ ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా.. చిన్నస్వామి స్టేడియంలో ఈమధ్య చేసిన నిర్మాణపరమైన మార్పులు, అభిమానుల భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించిన నివేదికను ప్రభుత్వానికి నిపుణుల కమిటీ సమర్పించింది. కమిటీ పేర్కొన్న అంశాల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన హోం మంత్రి ఐపీఎల్ మ్యాచ్‌లకు అనుమతిచ్చారు.చిన్నస్వామికి పూర్వ వైభవం తేవడం కోసం కేసీఎస్ అధ్యక్షుడు వెంకటేశ్ ప్రసాద్, ఆర్సీబీ యాజమాన్యం హోం మంత్రిని కలిసి పలుమార్లు మాట్లాడారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, నిపుణుల కమిటీ, నిపుణుల ఉప కమిటీ, రాష్ట్రంలోని సీనియర్ అధికారులు ఎంతో కృషి చేశారు. ఐపీఎల్ మ్యాచ్‌ల నిర్వహణలో ఆర్సీబీ యాజమాన్యానికి కేసీఎస్ పూర్తిగా సహకరిస్తుంది' అని కేసీఎస్ సెక్రటరీస సంతోష్ మీనన్ తెలిపారు. 19వ సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను చిన్నస్వామిలో ఢీకొట్టనుంది.నిరుడు జూన్ 4వ తేదీన తొక్కిసలాటలో 11 మంది మరణించడంతో చిన్నస్వామి స్టేడియం మూత పడింది. భద్రతాపరమైన లోపాలు ఉన్నందున చిన్నస్వామిలో మ్యాచ్‌ల నిర్వహణకు కోర్టు ససేమిరా అంది. పోలీసులు కూడా 'నో అబ్జెక్షన్ సర్టిఫికెట్' ఇవ్వలేదు. దాంతో.. అప్పటి నుంచి ఆ మైదానంలో ఒక్క క్రికెట్ మ్యాచ్ కూడా జరగలేదు. ఈ నేపథ్యంలో వెంకటేశ్ ప్రసాద్ నేతృత్వంలోని కొత్త కార్యవర్గం పూర్వవైభవంపై దృష్టి సారించింది. ఈ మేరకు ఆర్సీబీ యాజమాన్యంతో చర్చలు జరిపింది. చిన్నస్వామిలో భద్రతపై భరోసా కల్పించేందుకు అనువైన చర్యలను ప్రకటించింది.కృత్రిమ మేధతో పనిచేసే కెమెరాల సాయంతో పోలీసులు ప్రేక్షకుల మధ్య తోపులాట జరగకుండా చూస్తారు. అంతేకాదు స్టేడియంలోకి అభిమానులను అనుమతించేటప్పుడు, మ్యాచ్ అనంతరం బయటకు వెళ్లేటప్పుడు క్యూలో వెళ్లేలా చర్యలు తీసుకుంటారు. తద్వారా ఎవరికి ఎలాంటి ఇబ్బంది, ప్రమాదం జరగకుండా చూసుకుంటామని ఆర్సీబీ, కేఎస్‌సీఏ అంటున్నాయి. అందుకని ఒక్కసారే స్టేడియమంతా రూ.4.5 కోట్లు ఖర్చుతో ఈ ఏఐ కెమెరాలను ఏర్పాటు చేయాలని అనుకుంటున్నామని ఫ్రాంచైజీ వెల్లడించింది.

## న్యూజిలాండ్‌కు మరో భారీ ఎదురు దెబ్బ!




దక్షిణాఫ్రికాతో న్యూజిలాండ్ ఐదు మ్యాచుల టీ20 సిరీస్ ఆడుతున్న సంగతి తెలిసిందే. తొలి మ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో సౌతాఫ్రికా కివీస్‌పై విజయం సాధించింది. ఈ ఓటమిలో ఉన్న న్యూజిలాండ్ జట్టుకు మరో భారీ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ స్పిన్నర్ ఇష్ సోధీ గాయం కారణంగా జట్టుకు దూరమయ్యాడు.ప్రొటీస్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌కు ముందు నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో సోధీ(ఎబప్త్ర గానీటప్త్రతి) బొటన వేలుకు గాయమైంది. స్కానింగ్ చేయగా.. బొటనవేలు ఎముక విరిగినట్లు తేలింది. నాలుగు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని సోధీకి వైద్యులు సూచించారు. ఈ క్రమంలోనే సౌతాఫ్రికాతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌కు ఈ రైటార్మ్ స్పిన్నర్ దూరమయ్యాడు. తొలుత చిన్నపాటి గాయమని అందరూ భావించారు. అయితే స్కానింగ్‌లో వేలు విరిగినట్లు రావడంతో ఈ సిరీస్ మొత్తానికి దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. మిగిలిన రెండు టీ20 మ్యాచులకు కూడా సోధీ దూరం కానున్నాడు.న్యూజిలాండ్ బౌలింగ్ విభాగంలో సోధీ కీలక పాత్ర పోషిస్తాడనే విషయం అందరికీ తెలిసిందే. తనదైన స్పిన్‌తో ప్రత్యర్థులను టెన్షన్ పెడుతుంటాడు. మరోవైపు సౌతాఫ్రికాతో జరిగే రెండో టీ20కి లాకీ ఫెర్గూసన్ కివీస్ జట్టులో చేరనున్నాడు. టీ20 ప్రపంచ కప్ 2026 ఫైనల్లో భారత్ చేతిలో ఓడి రన్నరప్ గా నిలిచిన న్యూజిలాండ్ .. స్వదేశంలో సౌతాఫ్రికాతో టీ20 సిరీస్ ఆడుతోంది. ఇదిలా ఉంటే.. కివీస్ తో జరిగిన తొలి టీ20 మ్యాచ్ ద్వారా నలుగురు సౌతాఫ్రికా ఆటగాళ్లు అరంగేట్రం చేయడం విశేషం. ఇరు జట్ల మధ్య హామిల్టన్ వేదికగా రేపు(మంగళవారం) రెండో టీ20 జరగనుంది.

## ఐపీఎల్ 2026: హెడ్-అభిషేక్ శర్మ జోడీ అత్యంత ప్రమాదకరం: ఛతేశ్వర్ పుజారా





ఐపీఎల్ 2026 సందడి మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 28న ఆర్సీబీ-ఎస్ఆర్‌హెచ్ మధ్య మ్యాచ్‌తో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. ఈ నేపథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు గురించి టీమిండియా మాజీ క్రికెటర్ ఛతేశ్వర్ పుజారా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్‌లో అత్యంత విధ్వంసకర బ్యాటింగ్ లైనప్ ఉన్న జట్టు ఎస్ఆర్‌హెచ్ అని అభిప్రాయపడ్డాడు. ట్రావిస్ హెడ్-అభిషేక్ శర్మ ఓపెనింగ్ జోడీ ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ప్రమాదకరమని అన్నాడు.'గత రెండు సీజన్లలో ఎస్ఆర్‌హెచ్ ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ విధ్వంసకర బ్యాటింగ్ అద్భుతంగా ఉంది. తొలి బంతి నుంచే అటాక్ చేయగల సామర్థ్యం వారిద్దరికీ ఉంది. వారి వల్లే జట్టు తరచూ 250కి పైగా స్కోర్లు నమోదు చేస్తోంది. అత్యంత దూకుడైన ఓపెనింగ్ జోడీ ఎవరు అనే ప్రశ్న ఎదురైతే.. చాలా మంది కోహ్లీ-క్రిస్ గేల్ అని అంటారు. కానీ ప్రస్తుతం మాత్రం హెడ్-అభిషేక్ శర్మ జోడీనే మరింత విధ్వంసకరంగా మారింది. బౌలర్లు ఎవరూ అభిషేక్-హెడ్ వంటి ఓపెనర్లకు బౌలింగ్ చేయాలని అనుకోరు' అని పుజారా అన్నాడు.అయితే ఎస్ఆర్‌హెచ్‌కు ఒక ప్రధాన సమస్య ఉందని పుజారా అన్నాడు. హైదరాబాద్‌లో ఆడే మ్యాచ్‌ల్లో జట్టు భారీ స్కోర్లు సాధిస్తుంది కానీ బయట మైదానాల్లో మాత్రం అదే దూకుడు కొనసాగించలేకపోతుందని అన్నాడు. 'హైదరాబాద్ జట్టు ప్రధానంగా బ్యాటింగ్‌పైనే ఆధారపడుతోంది. ముఖ్యంగా క్లాసెన్, అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ వికెట్లు పడిపోయిన తర్వాత జట్టు పరుగులు చేయడంలో ఇబ్బంది పడుతోంది. ఇదే విషయం ప్రత్యర్థి జట్లు ఉపయోగించుకుంటున్నాయి. బౌలింగ్ విషయంలోనూ ఎస్ఆర్‌హెచ్ కాస్త మెరుగవ్వాలి' అని పుజారా పేర్కొన్నాడు.

## పాక్-బంగ్లా మ్యాచ్‌లో హైడ్రామా.. చెలరేగిన మరో వివాదం

బంగ్లాదేశ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో పాక్ 1-2 తేడాతో ఓడిన సంగతి తెలిసిందే. ఆఖరి మ్యాచ్‌లో 11 పరుగుల తేడాతో బంగ్లా విజయం సాధించింది. అయితే సిరీస్ ప్రారంభం నుంచి పాక్ ఏదో ఒక అంశంతో వార్తల్లో నిలుస్తూ వస్తోంది. రెండో వన్డేలో సల్మాన్ అఘా రనౌట్ తీవ్ర వివాదాస్పదమైంది. క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించారంటూ బంగ్లా ఆటగాళ్లపై విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మరో వివాదం తెరపైకి వచ్చిందిమూడో వన్డేలో బంగ్లాదేశ్ రివ్యూ వివాదానికి తావిస్తోంది. పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో చివరి ఓవర్‌ను బంగ్లా బౌలర్ రిషాద్ హుస్సేన్ వేశాడు. ఐదో బంతి లెగ్‌సైడ్ వైపు వెళ్లింది. అప్పుడు క్రీజులో షాహిన్ అఫ్రిది ఉన్నాడు. అయితే బంగ్లా జట్టు వైడ్ బాల్ విషయమై కాకుండా ఎల్బీడబ్ల్యూ కోసం రివ్యూకి వెళ్లింది. రిప్లేలో బంతిని బ్యాట్ తాకినట్లు తేలింది. దీంతో అంపైర్ దాన్ని లీగల్ డెలివరీగా తేల్చాడు. అయితే బంగ్లా జట్టు రివ్యూ కోల్పోయింది. కానీ అసలు వివాదం ఇక్కడే మొదలైంది.డీఆర్ఎస్ రివ్యూ టైమ్ ఆన్ కాలేదని.. తెరపై రిప్లేను చూసిన తర్వాత బంగ్లా ప్లేయర్లు రివ్యూకు వెళ్లారని పాక్ ఆరోపిస్తోంది. ఈ మేరకు మ్యాచ్ అనంతరం హెడ్ కోచ్ మైక్ హెస్సన్ మ్యాచ్ రిఫరీ నీయాముర్ రషీద్‌ను కలిసి ఈ విషయంపై ఐసీసీకి అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఆఖరి బంతికి అఫ్రిది స్టంపౌట్ అవ్వడంతో పాక్ 11 పరుగుల తేడాతో ఓడింది.



## పాకిస్థాన్ ఎలాగూ గెలవదు.. ఇక ఐసీసీ ట్రోఫీలను దొంగలిస్తారేమో!: కమ్రాన్ అక్మల్



పాకిస్థాన్ క్రికెట్ జట్టు గత కొంతకాలంగా విమర్శలు ఎదుర్కొంటూ వస్తోంది. టీ20 ప్రపంచ కప్ టోర్నీలోనూ విఫలయత్నాలు చేసి సూపర్ 8 దశలోనే నిష్క్రమించింది. తాజాగా బంగ్లాదేశ్‌తో పాక్ మూడు వన్డేల సిరీస్ ఆడింది. ఆఖరి మ్యాచ్‌లో 11 పరుగులతో ఓడి 2-1 తేడాతో సిరీస్‌ను కోల్పోయింది. దీంతో పాక్ జట్టు మరోసారి విమర్శలపాలైంది. బంగ్లాపై ఓటమి నేపథ్యంలో పాక్ మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీపై విమర్శలు గుప్పించాడు.'ఇప్పుడున్న పరిస్థితుల్లో నెదర్లాండ్స్ వంటి జట్లు కూడా పాకిస్థాన్‌తో సిరీస్ ఆడాలని కోరుకుంటాయి. పాక్‌ను ఓడించి టెస్ట్ హోదా పొందాలని ఆశిస్తాయి. వాళ్లను అసలు తప్పుపట్టడానికి లేదు. పాకిస్థాన్ క్రికెట్ పరిస్థితే దారుణంగా మారింది. ఇప్పుడు మీరు ఎలాగూ మ్యాచ్‌ల్లో గెలవరు.. మరి ఐసీసీ ట్రోఫీలు దొంగలించి తీసుకువస్తారా?' అని నఖ్వీపై కమ్రాన్ పరోక్షంగా విమర్శలు చేశాడు.తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్.. నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 290 పరుగులు చేసింది. తంజీద్ హసన్ తమీమ్(107) సెంచరీతో చెలరేగాడు. లక్ష్యఛేదనకు దిగిన పాక్.. 279 పరుగులకే కుప్పకూలింది. సీనియర్ బ్యాటర్ సల్మాన్ అలీ అఘా(106) సెంచరీ చేసినా.. జట్టును గెలిపించలేకపోయాడు. ఆఖర్లో కెప్టెన్ అఫ్రిది(37) రెండు భారీ సిక్సర్లు బాది జట్టును విజయ పథం వైపు నడిపించే ప్రయత్నం చేశాడు. కానీ ఆ తర్వాతి బంతికే అఫ్రిది స్టంపౌట్ అవ్వడంతో బంగ్లా విజయం లాంఛనమైంది. 11 పరుగుల తేడాతో ఓడిన పాక్.. 1-2తో సిరీస్‌ను కోల్పోయింది.




# మరోమారు అనుష్క పెళ్లి వార్తలు

## పెళ్లి పీటలు ఎక్కనుందంటూ సోషల్ మీడియాలో హల్‌చల్




దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు 'లేడీ సూపర్ స్టార్'గా వెలుగొందిన అనుష్క శెట్టి వివాహ వార్తలు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. గత కొన్నేళ్లుగా ఆమె పెళ్లిపై అనేక ఊహాగానాలు వచ్చినప్పటికీ, ఈసారి మాత్రం ఆమె త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. 44 ఏళ్ల అనుష్క ఈ ఏడాది పెళ్లి పీటలు ఎక్కేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వరుడు ఆమె కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన బెంగళూరుకు చెందిన ఒక ప్రముఖ వ్యాపారవేత్త అని, ఇది పూర్తిగా పెద్దలు కుదిర్చిన సంబంధమని సమాచారం. ఇప్పటికే ఇరు కుటుంబాల మధ్య చర్చలు పూర్తయ్యాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. చాలా కాలంగా అనుష్క పేరు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో కలిపి వినిపిస్తున్న ప్పటికీ, వారిద్దరూ కేవలం ప్రాణ స్నేహితులమని పలుమార్లు స్పష్టం చేశారు. తాజా పరిణామాలతో ఈ రూమర్లకు చెక్ పడే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు, అనుష్క గత చిత్రం 'ఘాటి' ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ఆమె ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె కేవలం మలయాళ చిత్రం 'కథనార్' షూటింగ్‌లో మాత్రమే పాల్గొంటున్నారు. ఈ సినిమా పనులు పూర్తయిన వెంటనే ఆమె వివాహం చేసుకునే ఛాన్స్ ఉందని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.





# డేట్స్ కుదరక దురంధర్ వదులుకున్నా

## సీనియర్ నటుడు అనిల్ కపూర్ వెల్లడి



ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం 'ధురంధర్ 2' రణ్‌వీర్ సింగ్ ప్రధానపాత్రలో ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చి 19న  ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో తాను అతిథి పాత్ర వదులుకోవాల్సి వచ్చిందని బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్‌కపూర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.  ఆ సినిమాలో ఓ కీలక అతిథి పాత్ర కోసం ఆదిత్య నన్ను సంప్రదించారు. అందులో నటించాలని నేనూ కోరుకున్నా. కానీ, ఆ సమయంలో అప్పటికే మరో దర్శకుడికి డేట్స్ ఇచ్చేశాను. దీంతో 'ధురంధర్ 2'లో నటించలేకపోయాను. ఒకరికి ఇచ్చిన డేట్స్‌ను క్యాన్సిల్ చేసి.. మరో సినిమాను అంగీకరించడం సమంజసం కాదు. అందులో నటించే అవకాశం కోల్పోవడం నా దురదృష్టమే.. కానీ నా బాధ్యత ముందు ఇది చిన్న విషయం. నాకు వృత్తిపై ఉన్న నిబద్ధత, క్రమశిక్షణ వల్లే ఈరోజు ఈ స్థాయిలో ఉన్నాను. చిత్రపరిశ్రమలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే కేవలం టాలెంట్ ఉంటే సరిపోదు. ఇచ్చిన మాట మీద నిలబడటం చాలా ముఖ్యం అని అనిల్ కపూర్ చెప్పారు. భవిష్యత్తులో ఆదిత్య సినిమాలో నటించే అవకాశం రావాలని కోరుకున్నారు. 'ధురంధర్' సూపర్ హిట్ కావడంతో దీని సీక్వెల్‌పై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ప్రీబుకింగ్స్‌లో ఈ చిత్రం హవా చూపిస్తోంది. ఇప్పటి వరకూ కేవలం పెయిడ్ ప్రీమియర్స్, అడ్వాన్స్ బుకింగ్స్‌లోనే రూ.27 కోట్లు వసూళ్లు చేసినట్లు సినీ వర్గాలు తెలిపాయి. ఇప్పటి వరకూ 5లక్షలకు పైగా టికెట్స్ సేల్ అయినట్లు తెలుస్తోంది. ఇంకా విడుదలకు సమయం ఉండడంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా 9530 థియేటర్స్‌లో ఈ చిత్రం విడుదల కానుంది. మొదటి భాగం కేవలం హిందీలోనే విడుదలై రికార్డులు బ్రేక్ చేయగా.. రెండో భాగాన్ని ఒకేసారి ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు.

# దురంధర్-2 ప్రీ బుకింగ్స్ జోరు

## ఉస్తాద్‌కు పోటీగా భారీగా టిక్కెట్ల అమ్మకాలు




హైదరాబాద్ బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ ద రివెంజ్ ' సినిమాకు ఊహించని స్థాయిలో స్పందన లభిస్తోంది. బుక్‌మైషోలో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమైనప్పటి నుంచి టికెట్ అమ్మకాలు ఏమాత్రం తగ్గకుండా రోజురోజుకూ మరింత పెరుగుతున్నాయి. బాలీవుడ్ సినిమా అయినప్పటికీ, టాలీవుడ్ టైర్-1 స్టార్ హీరో సినిమా తరహాలో బుకింగ్స్ ట్రెండ్ కనిపించడం ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. మార్చి 19న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' భారీ స్థాయిలో విడుదల కానుంది. నగరంలో ఇప్పటికే ఆ సినిమాకు రిలీజ్ ఫీవర్ నెలకొన్నప్పటికీ, దానికి ముందు రోజు అంటే మార్చి 18న ప్లాన్ చేసిన 'ధురంధర్ 2' ప్రీమియర్ షోలు కూడా భారీ స్పందనను సొంతం చేసుకుంటున్నాయి. ప్రస్తుతం నగరంలోని ప్రముఖ మల్టీప్లెక్స్‌లలో టికెట్లు వేగంగా అమ్ముడవుతున్నాయి. ముఖ్యంగా గచ్చిబౌలిలోని ఏఎంబీ సినిమాస్‌లో ప్రీమియర్ షోలు ఇప్పటికే హౌస్‌ఫుల్ అయ్యాయి. అలాగే ప్రసాద్స్ మల్టీప్లెక్స్ లో కూడా బుకింగ్స్ ఫాస్ట్ ఫిల్లింగ్ మోడ్‌లో కొనసాగుతున్నాయి. నగరంలోని మిగతా మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో కూడా టికెట్లు వేగంగా అమ్ముడవుతుండటంతో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. అయితే ఈ సినిమాకి సంబంధించి కొన్ని అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా సినిమా రన్‌టైమ్ దాదాపు 3 గంటల 55 నిమిషాలు ఉండటం, ప్రేక్షకులను ఆలోచనలో పడేసే సూచనలు ఉన్నాయని అంటున్నారు. ఫ్యామిలీ ఆడియన్స్ కూడా ఇలాంటి సినిమాలకు దూరంగా ఉండే అవకాశం ఉంటుంది. అయినప్పటికీ ఈ అంశాలు ఏవీ 'ధురంధర్ 2' క్రేజ్‌ను  తగ్గించలేకపోయాయి.

# దురంధర్ మూవీ టేకింగ్ సూపర్బ్

## అందుకేనేమో ఆదిత్యధర్‌పై అందరికీ అసూయ

## రామ్‌గోపాల్ వర్మ సంచలన కామెంట్స్

సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తన కామెంట్స్‌తో హాట్ టాపిక్‌గా మారారు. బాలీవుడ్ దర్శకుడు ఆదిత్య ధర్ ప్రతిభను ప్రశంసిస్తూనే, ఆయనపై ఇండస్ట్రీ అసూయ చూపిస్తుందంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల ఆదిత్య ధర్ తెరకెక్కించిన 'ధురంధర్' సినిమా చూసిన తర్వాత తనకు ఆయనపై భారీ అభిమానం పెరిగిందని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఆ చిత్రంలోని మేకింగ్, టేకింగ్ తనను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు. ఆదిత్య ధర్ తన ప్రత్యేక శైలితో సినిమా మేకింగ్‌ను పూర్తిగా కొత్త దిశలోకి తీసుకెళ్లారని వర్మ ప్రశంసించారు. అయితే ఇదే సమయంలో పరిశ్రమలో ఆయనపై అసూయ కూడా పెరుగుతోందని వర్మ వ్యాఖ్యానించారు. ఆదిత్య ధర్ తీసుకొచ్చిన కొత్త తరహా మేకింగ్ వల్ల పలు భారీ యాక్షన్ చిత్రాల టీమ్‌లు తమ సినిమాల షూటింగ్‌లను ఆపేసి రీ-షూటింగ్ చేయాల్సి వస్తోందని చెప్పారు. దీంతో కొందరు నిర్మాతలు నష్టపోతున్నారని, అందుకే ఆదిత్య ధర్ ,ఆయన భార్య యామీ గౌతమ్ పతనం కోసం కొందరు వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి. రామ్ గోపాల్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో కూడా విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి.







Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**